# ప్రజా తపన
prajathapana.com
News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 126 శనివారం 01 జులై 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-




## ‘గుండె పగిలిపోతోంది”

**ఇంఫాల్, జూన్ 30:**

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మణిపూర్‌లో పర్యటిస్తున్నారు. బాధితులు ఎక్కువగా ఉన్న మొయిరాంగ్‌లోని ప్రజల్ని పలకరించారు. వారితో కాసేపు మాట్లాడారు. అక్కడి బాధితుల్లో కొందరు రాహుల్‌ని పట్టుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. వాళ్లను ఓదార్చిన రాహుల్..”గుండె పగిలిపోతోంది” అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. “ఇక్కడి ప్రజల్ని కదిలిస్తేనే గుండె పగిలిపోతోంది. చాలా మంది తమ వాళ్లను పోగొట్టుకున్నారు. నిరాశ్రయులయ్యారు. ప్రతి ఒక్కరూ సాయం కోసం అర్థిస్తున్నారు. చిన్నారులు వెక్కివెక్కి ఏడుస్తున్నారు. ఇప్పుడు మణిపూర్‌లో శాంతియుత వాతావరణం ఎంతో అవసరం. ఇంత మంది ప్రాణాల్ని కాపాడేందుకు అందరం కలిసి కట్టుగా పని చేయాలి. ఇక్కడి ప్రజలు ప్రశాంతంగా గపిడేందుకు ప్రయత్నించాలి. రిలీఫ్ క్యాంప్‌లోనూ ప్రజలతోనూ మాట్లాడాను. అక్కడ రోజువారీ సరుకులకే ఇబ్బందిగా ఉంది. వాళ్లకు కావాల్సి నవేవీ అందుబాటులో లేవు. ప్రభుత్వం దీనిపై

02

## ఫార్మాకంపెనీలో భారీ పేలుడు



02

## గోదావరి జిల్లాల్లో వైసీపీకి సీటు రాదు

**కాకినాడ, జూన్ 30:**

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో వైసీపీకి ఒక్క సీటు కూడా రాకూడదని.. అది అసాధ్యమేమీ కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వైసీపీ జెండా ఎగరకూడదన్నది.. ఎవరెస్ట్ ఎక్కడం కంటే ఎంతో సులభమన్నారు. కాకినాడ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, కాకినాడ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వైస్ ఛైర్మన్ తోట సుధీర్ శుక్రవారం భీమవరం నిర్మలా ఫంక్షన్ హాల్లో జరిగిన ఓ కార్యక్రమంలో జనసేన పార్టీలో



02

## ధరణి తీసేస్తే రైతుబంధు ఆగుతుంది



02

## 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశం

**ఢిల్లీ మెట్రో రైలులో ప్రయాణించిన ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ జూన్ 30**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఢిల్లీ మెట్రో రైలులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికులతో కలుపుగోలుగా ముచ్చటిస్తూ ఢిల్లీ విశ్వవిద్యాలయానికి వెళ్లారు. ఈ విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఢిల్లీ మెట్రోలో ఆయన ప్రయాణికులతో జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.ఢిల్లీ



02

## షోడశదిన కిష్కింధాకాండ పారాయణదీక్ష ప్రారంభం



**తొలిరోజు 5 సర్గలు పారాయణం**

**తిరుమల**

తిరుమల వసంత మండపంలో 16 రోజుల పాటు జరుగనున్న షోడశదిన కిష్కింధాకాండ పారాయణ దీక్ష శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం 8.30 నుండి 10 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఈ సందర్భంగా ధర్మగిరి

02

## మద్య నిషేధం అని చెప్పిన జగన్ లక్ష కోట్ల మద్యం అమ్మాడు

**వచ్చే ఎన్నికల్లో జగన్ ఓడాలి...రాష్ట్రం గెలవాలి**

**- చంద్రబాబు నాయుడు**

**అమరావతి**

కృష్ణా జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, అతని అనుచరులు, మద్దతు దారులు శుక్రవారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రా ్రష్టా న్ని తెలుగు దేశం తప్ప ఎవరూ కాపాడలేరని పార్టీలోకి వచ్చిన సుభాష్ చంద్రబోస్ ను అభినందిస్తున్నా.
అతనితో పాటు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, ఇతర నేతలకు ఆహ్వానం. నేను ఒకటే చెపుతున్నా.....వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం గెలవాలి. అప్పుడే ప్రజలకు మంచి జరుగుతుంది. కరుడుగట్టిన నేరస్థుడిని నమ్మి సిఎంని చేసి ప్రజలు అంతా మోసపోయారు. నేను నా కోసం కాదు....రాష్ట్రం కోసం ఆలోచన చేస్తున్నా.
పోలవరం పూర్తి అయ్యి ఉంటే రాష్ట్రం సుభిక్షం అయ్యేది. తెలంగాణకు హైదరాబాద్ ఉన్నట్లు...మనకు అమరావతి



ఉండాలని ప్రయత్నించాను. రాజధాని కోసం భూములు తీసుకున్నాం...నిర్మాణాలు మొదలు పెట్టాం. జగన్ మూడు రాజధానులు అని అమరావతిని ఆపేశాడు. విశాఖ ను ఎంత నాశనం చేశాడో చూశాం కదా. అమరావతి పూర్తి అయ్యి ఉంటే మన పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు వచ్చేవి....కానీ నేడు ఆ పరిస్థితి లేదు. కృష్ణా డెల్టాకు నీటి కష్టాలు లేకుండా పట్టిసీమ కట్టాను. పోలవరం కట్టడానికి 5 ఏళ్లు పడుతుంది అని.....ఏడాదిలో పట్టిసీమ పూర్తి చేశాను. నీళ్లు ఇచ్చాను. నేను తెచ్చిన పట్టిసీమ

02

# గోదావరి జిల్లాల్లో వైసీపీకి సీటు రాదు

(మొదటిపేజీ తరువాయి)

చేరారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. వైసీపీ గెలవకూడదు అనడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. వైసీపీ పాలనలో యువతకు ఉపాధి లేదు.. రైతులకు లాభం సంగతి పక్కన పెడితే కనీసం గిట్టుబాటు ధర దక్కడం లేదు. గిట్టుబాటు కల్పించకపోగా ప్రతి బస్తాకీ రూ.వంద చొప్పున దోచుకుంటున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయి. ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారు. సగటు యువతకు ఉపాధి, రైతుకి గిట్టుబాటు ధర లాంటివి సాధించాలంటే చట్టాల మీద అవగాహన ఉన్న వ్యక్తుల సమూహం అవసరం. తోట సుధీర్ లాంటి వ్యక్తుల రాకతో పార్టీ బలంగా పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నేరస్తులను ఎదుర్కోవాలంటే చట్టాల మీద అవగాహన ఉన్న వ్యక్తుల మద్దతు అవసరం అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను అధిగమించి ముందుకు వెళ్లాలన్నా చట్టాల మీద సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులు కావాలన్నారు. రాజకీయాల్లోకి పోరాట పటిమ, విలువలు ఉన్న వారు రావాలన్నది తన ఆకాంక్ష అని అన్నారు. ప్రముఖ న్యాయవాది తోట సుధీర్ లాంటివారు జనసేన పార్టీలో చేరికతో అది నెరవేరిందన్నారు. సుధీర్ తో వ్యక్తిగత సాన్నిహిత్యం ఉన్నా ఎప్పుడూ రాజకీయాల్లోకి



రమ్మని ఆహ్వానించలేదు. వారి కుటుంబం మొత్తం మద్దతు ఇచ్చి పంపారు. ఆయనతోపాటు పార్టీలో చేరేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ 5 వేల మందిని కదిలించే శక్తి ఉంది. వచ్చే ఎన్నికల్లో కాకినాడలో జనసేన జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో అమ్ముడుపోవడం తేలిక. నా మటుకు నాకు పుట్టిన నేల బాగుండాలి.. దేశం బాగుండాలి అన్న కోరిక తప్ప మరే కోరికా లేదు. అడ్డదారులు తొక్కకుండా నిజాయతీగా రాజకీయాలు చేయడం చాలా కష్టం. ఆ విధంగా నిలబడ్డాం కాబట్టే ఈ రోజు ప్రతి ఒక్కరూ మన వైపు వస్తున్నారని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

# ఫార్మా కంపెనీలో భారీ పేలుడు

**విశాఖపట్టణం, జూన్ 30**

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో మరో ప్రమాదం జరిగింది. రియాక్టర్ పేలిన ఘటనలో దట్టమైన పొగలు వ్యాపించాయి. మంటలు ఎగసి పడ్డాయి. ఈ దుర్ఘటనలో ఇద్దరు చనిపోయినట్టు తెలుస్తోంది. రెండు రియాక్టర్లు పేలిన ఘటనలో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అచ్యుతాపురం సెజ్‌లో ఉన్న సాహితీ ఫార్మాటికల్ కంపెనీలో ఈ ఉదయం ప్రమాదం జరిగింది. రెండు రియాక్టర్లు పేలడంతో భారీగా మంటలు ఎగసి పడ్డాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు. ఇందులో ఇద్దరని చనిపోయినట్టు తెలుస్తోంది. మిగిలిన వాళ్లను విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్టు సమాచారం. ప్రమాదం సంగతి తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పాట్‌కు చేరుకున్నారు. ఎగసిపడుతున్న అగ్ని కీలలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించారు. గంటలతరబడి ఆ మంటలు అదుపులోకి రాలేదు.

# ‘గుండె పగిలిపోతోంది”

(మొదటిపేజీ తరువాయి)

తప్పకుండా దృష్టి సారించాలి. నేనిక్కడే ఉన్నాను. శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ఏం చేయాలో అది చేస్తాను”మొయిరాంగ్‌తో పాటు బిష్ణుపూర్‌లోని రిలీఫ్ క్యాంప్‌లలోనూ పర్యటించారు రాహుల్ గాంధీ. అల్లర్ల కారణంగా తీవ్రంగా నష్టపోయిన బాధితులను పరామర్శించారు. మణిపూర్ కాంగ్రెస్ చీఫ్ ఓక్రం ఇబోబ్యేయ్ సింగ్‌తో పాటు పార్టీ జనరల్ సెక్రటరీ కేసే వేణుగోపాల్ రాహుల్‌తో ఉన్నారు. అంతకు ముందు రోజు చురచంద్‌పూర్‌లోని బాధితులను పరామర్శించారు రాహుల్. అయితే ..బాధితులను కలిసేందుకు అధికారులు అంగీకరించడం లేదని కాంగ్రెస్ ఆరోపించింది. రాహుల్ కాన్వాయ్ ను అడ్డుకున్న పోలీసులు రోడ్డు మార్గం ద్వారా వెళ్లొద్దని ఆయనకు సూచించారు. భద్రతా పరమైన కారణాల దృష్ట్యా వాయు మార్గంలో వెళ్లాలని చెప్పారు. హెలికాప్టర్ లో అక్కడి వెళ్లవచ్చని సూచించారు. హింసాత్మక ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్తగా బిష్ణుపూర్ లో కాన్వాయ్ ని ఆపివేయాలని రాహుల్ గాంధీని కోరినట్లు పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. రాహుల్ గాంధీని అడ్డుకోవడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ట్విట్టర్ వేదికగా స్పందించారు. మణిపూర్ లోని బిష్ణుపూర్ సమీపంలో రాహుల్ కాన్వాయ్ ను పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. సహాయ శిబిరాల్లో మగ్గుతున్న ప్రజలను కలుసుకునేందుకు, కలహాలతో అల్లాడుతున్న రాష్ట్రంలో వైద్యం అందించేందుకు రాహుల్ అక్కడికి వెళ్తుండగా పోలీసులు నిలువరించినట్లు చెప్పారు. మణిపూర్ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మౌనం వీడటం లేదని, రాష్ట్రాన్ని వదిలేశారని ఆరోపించారు.

# 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశం

(మొదటిపేజీ తరువాయి)

మెట్రో రైలులో యువతీ, యువకులు, మహిళలతో మోదీ ఎంతో ఆత్మీయంగా, నవ్వుతూ ముచ్చటించారు. చాలా కాలం నుంచి పరిచయం ఉన్న స్నేహితులతో మాట్లాడినట్లుగా వీరి హావభావాలు కనిపించాయి. ఢిల్లీ యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. యూనివర్సిటీ వరకూ మెట్రోలోనే ప్రయాణించిన మోదీ...ప్రయాణికులతో ముచ్చటించారు. ఆ తరవాత వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఆహ్వానం అందడం చాలా సంతోషంగా ఉందని చెప్పిన మోదీ...దేశ పురోగతికి విద్యాసంస్థలే ప్రతీకలు అని వెల్లడించారు. ఢిల్లీ యూనివర్సిటీ కేవలం యూనివర్సిటీ మాత్రమే కాదని, ఎంతో మందికి జీవితాలను అందించిందని కొనియాడారు. ఎన్నో ఉద్యమాలకూ ఈ యూనివర్సిటీ ఊపిరి పోసిందని అన్నారు. గతంలో ఢిల్లీ యూనివర్సిటీ కింద కేవలం 3 కాలేజీలు మాత్రమే ఉండేవని ఇప్పుడా సంఖ్య 90కి చేరుకుందని గుర్తు చేశారు. ఇదే సమయంలో భారత దేశం ఆర్థికంగానూ పురోగతి సాధిస్తోందని స్పష్టం చేశారు. కొన్నేళ్లుగా దేశంలో ఎమ్,ఎఎఓ, ఔమ ల సంఖ్య పెరిగిందని తెలిపారు. “భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తైంది. సరిగ్గా ఇదే ఏడాది ఢిల్లీ యూనివర్సిటీ 100 ఏళ్లు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉంది. ఇది కేవలం ఓ యూనివర్సిటీ కాదు. ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసింది. కొన్నేళ్ల క్రితం ఈ యూనివర్సిటీ కింద కేవలం మూడు కాలేజీలు ఉండేవి. ఇప్పుడు 90కిపైగా ఉన్నాయి. ఒకప్పుడు భారత దేశం సరైన ఆర్థిక వ్యవస్థ లేని దేశాల జాబితాలో ఉండేది. ఇప్పుడు ప్రపంచంలోనే ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. ఢిల్లీ యూనివర్సిటీలో అబ్బాయిల కన్నా అమ్మాయిల సంఖ్యే పెరుగుతోంది”ఇదే ప్రసంగంలో మరి కొన్ని కీలక విషయాలు ప్రస్తావించారు ప్రధాని మోదీ. 2047 నాటికి భారత్‌ని అభివృద్ధి చెందిన దేశంగా తయారు చేయాలన్నదే తమ లక్ష్యం అని తేల్చి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా భారత్‌కి గౌరవం పెరుగుతోందని అన్నారు. “2047 నాటికి భారత్‌ని అభివృద్ధి చెందిన దేశంగా తయారు చేయాలి. అదే మా లక్ష్యం. అమెరికా పర్యటనకు గతంలోనూ వెళ్లాను. కానీ వెళ్లిన ప్రతిసారీ నాకో విషయం అర్థమైంది. భారత్ పట్ల అక్కడి వాళ్లకు గౌరవం పెరుగుతోంది. ఇప్పుడు ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగింది. లింగనిష్పత్తిలోనూ గణనీయ మార్పు సాధించాం. డ్రోన్ పాలసీలోనూ మెరుగయ్యాం. ఒకప్పుడు స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశాం. ఇప్పుడు శాంతియుత మార్గంలో దేశాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాం. భారీ యూనివర్సిటీలు, కాలేజ్‌లు అందుబాటులోకి వస్తున్నాయి. వాటికి అంతర్జాతీయంగా గుర్తింపు కూడా లభిస్తోంది”ఢిల్లీ విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో మోదీ ముఖ్య అతిథిగా, విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ టెక్నాలజీ ఫ్యాకల్టీ, కంప్యూటర్ సెంటర్, అకడమిక్ బ్లాక్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసారు. కాఫీ టేబుల్ పుస్తకాలను ఆవిష్కరించారు.

# షోడశదిన కిష్కింధాకాండ పారాయణదీక్ష ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

వేద విజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్.అవధాని మాట్లాడుతూ “మారుతస్య సమోవేగే గరుడస్య సమోజవే” అనే శ్లోకంలో మొదటి అక్షరానికి సూచికగా మొదటి రోజు 1 నుండి 5 వరకు గల సర్గలను పండితులు పారాయణం చేస్తున్నట్టు చెప్పారు. సీతమ్మ జాడను వెతుక్కుంటూ సుగ్రీవుని వద్దకు రాముడు వెళ్లడం, ఆంజనేయుని పరిచయం, రాముడు, సుగ్రీవుడు మైత్రి కుదుర్చుకోవడం, వాలిని శిక్షిస్తానని శ్రీరాముడు అభయం ఇవ్వడం తదితర ఘట్టాలను ఈ సర్గల ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. వసంత మండపంలో 16 మంది నిష్ణాతులైన వేద పండితులు శ్లోకాలను పారాయణం చేశారు. అదేవిధంగా, ధర్మగిరి వేద విజ్ఞానపీఠంలో మరో 16 మంది వేదపండితులు హోమాలు, జపాలు, వేదపారాయణం నిర్వహించారు.

# ధరణి తీసేస్తే రైతుబంధు ఆగుతుంది

**అదిలాబాద్, జూన్ 30:**

తెలంగాణ వచ్చాకే గిరిజన, తండాలను డెవలప్ చేశామని సీఎం కేసీఆర్ అన్నారు. ఒకప్పుడు అంటురోగాలతో ఉమ్మడి ఆదిలాబాద్ తల్లడిల్లిపోయిందని, ఇప్పుడు పరిస్థితి మొత్తం సద్దుమణిగిపోయిందని అన్నారు. తెలంగాణ వచ్చింది కాబట్టే కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏర్పాటు అయిందని అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించిన ప్రగతి నివేదన సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. రెండు మూడు నెలల్లో మారుమూల తండాలకు, పొలాలకు కూడ త్రీ ఫేస్ కరెంట్ ఇస్తామని చెప్పారు. రెండు మూడు రోజుల్లో 47 వేల ఎకరాల పోడు భూములను పంపిణీ చేస్తామని అన్నారు. కాంగ్రెస్ నేతలు అవాకులు, చవాకులు పేల్చుతున్నారని అన్నారు. ధరణి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ నేతలు మాత్రం తీసేయాలని అంటున్నారని అన్నారు. ధరణి వల్లే భూములు ఇతరుల పేరు మీదకు మార్చడం కుదరదని, రైతు మరణించగానే రూ.5 లక్షల బీమా అందుతోందని అన్నారు. ధరణి లేకపోతే దళారీల రాజ్యం వస్తుందని, రకరకాల ఇబ్బందులు వస్తాయని అన్నారు. అదే తీసేస్తే రైతు బంధు కూడా అందే పరిస్థితి కూడా ఉండబోదని అన్నారు. మహారాష్ట్రలో కూడా ప్రజలు బీఆర్ఎస్ పథకాల పట్ల ఆకర్షితులు అవుతున్నారని, మాకు కూడా ఆ పథకాలు కావాలని అక్కడి ప్రభుత్వాన్ని కోరుతున్నారని అన్నారు. ఆసిఫాబాద్‌కు చేరుకున్న ఆయన ముందుగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కుమ్రంభీం చౌరస్తాలో కుమ్రంభీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కొత్తగా నిర్మించిన జిల్లా పోలీస్ ఆఫీస్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత కలెక్టరేట్‌లో జిల్లా



సమీకృత కార్యాలయాల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. అక్కడ పురోహితులు సీఎం కేసీఆర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం కేసీఆర్.. కలెక్టర్‌ను ఆయన కార్యాలయంలో సీట్లో కూర్చోబెట్టారు. కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పారు. ఆ తర్వాత కలెక్టర్.. సీఎం కేసీఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు.

### పోడు భూముల పట్టాల పంపిణీ

రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూముల పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతోంది. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించి లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేశారు. మహిళల పేరు మీదనే పట్టాలు పంపిణీ చేస్తున్నట్లుగా సీఎం తెలిపారు. అంతేకాక, వారికి రైతు బంధ నిధులను కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. పోడు భూముల రైతులపై గతంలో నమోదైన కేసులను ఎత్తివేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. అతి తక్కువ కాలంలోనే తెలంగాణలో మంచి ప్రగతి సాధించామని చెప్పారు. తెలంగాణలో అన్ని వర్గాల వారికి 24 గంటల కరెంటు వస్తుందని, ఈ ఘనత విద్యుత్ శాఖలోని ప్రతి ఒక్కరికి దక్కుతుందని అన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఆసిఫాబాద్‌కు చేరుకున్న ఆయన ముందుగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కుమ్రంభీం చౌరస్తాలో కుమ్రంభీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కొత్తగా నిర్మించిన జిల్లా పోలీస్ ఆఫీస్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత కలెక్టరేట్‌లో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. అక్కడ పురోహితులు సీఎం కేసీఆర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం కేసీఆర్.. కలెక్టర్‌ను ఆయన కార్యాలయంలో సీట్లో కూర్చోబెట్టారు. కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పారు. ఆ తర్వాత కలెక్టర్.. సీఎం కేసీఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు.

# మద్య నిషేధం అని చెప్పిన జగన్ లక్ష కోట్ల మద్యం అమ్మాడు

(మొదటిపేజీ తరువాయి)

నీళ్లు తాగారు కానీ నన్ను మీరు మరిచిపోయారు.

కృష్ణ, గోదావరి నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వొచ్చు అని ప్రణాళికలు సిద్ధం చేశాం. ఒక అసమర్థుడు, అవినీతి పరుడు సిఎం అయితే ఏమవుతుందో పోలవరం చూస్తే అర్థం అవుతుంది. పోలవరంలో నిర్మాణ సంస్థలను, అధికారులను మార్చి ప్రాజెక్టుకు నష్టం చేశారని ఆరోపించారు.

డయాఫ్రం వాల్, గైడ్ బండ్ దెబ్బతిన్నాయి...దీనికి కారణం ఏంటి. 5 ఏళ్లు మనం పడిన కష్టం అంతా బూడిదపాలు అయ్యింది. పోలవరం పోయింది...అమరావతి పోయింది. రాష్ట్రంలో ఇప్పుడు ఒక్క రోడ్డుకూడా బాలేదు....నేషనల్ హైవేలు ఎలా ఉన్నాయి....రాష్ట్ర రహదారులు ఎలా ఉన్నాయి...చూడండి. వాతావరణ పరంగా మన దగ్గర ఎండలుఎక్కువ ఉంటాయి.దీన్ని సోలార్ ఎనర్జీ గా ఉపయోగించుకుంటే విద్యుత్ చార్జీలు పెంచాల్సిన అవసరం ఉండదని అన్నారు. జగన్ ప్రభుత్వం 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. ఇది గమనించే నాడు సోలార్ విద్యుత్ ను ప్రోత్సహించాం. మనం అధికారంలో ఉండి ఉంటే విద్యుత్ చార్జీలు పెంచాల్సిన అవసరం ఉండేది కాదు. సోలార్ విద్యుత్ ద్వారా మోటార్ దగ్గరే విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు.



సోలార్ విద్యుత్ ను మళ్లీ ప్రమోట్ చేసి ప్రజలపై విద్యుత్ భారం లేకుండా చేస్తాం.

ఈ ప్రభుత్వం మొటార్లకు మీటర్లు పెట్టి.....రైతులకు ఉరితాళ్లు వేసింది.

రాష్ట్రంలో వైసీపీకి అధికారంతో బాగుపడింది ఒకే ఒక్కడు..అదే జగన్. నాడు మద్య పాన నిషేదం అన్నాడు...లక్ష కోట్ల మద్యం అమ్మాడు...ఈ సిఎంను ఏమనాలి? మద్యం షాపుల్లో ఆన్లైన్ పేమెంట్లు ఎందుకు అనుమతించడం లేదు? ఇలాంటి సిఎం ను ఓడించడానికి.. .అన్ని వర్గాలు కలిసి రావాలి. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం గెలవాలి.

సైకో పోవాలి....సైకిల్ రావాలి. అప్పుడే రాష్ట్రానికి న్యాయం జరుగుతుంది. కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఉపసభాపతి, మండలి బుద్ధ ప్రసాద్ పాల్గొన్నారు.

# చంద్రబాబుతో డిప్యూటీ సీఎం కొడుకు భేటీ

**విజయనగరం:**

ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రం వారసుల పోరుతో వేడెక్కుతోంది. ప్రధానంగా ఉత్తరాంధ్ర ఉమ్మడి జిల్లాల్లో 2024 ఎన్నికల్లో ఆశావహులుగా వారసుల పేర్లు బయటకు వస్తున్నాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పార్టీ విధివిధానాలు ఆ పార్టీలోని నేతలకే మింగుడు పడటం లేదు. ఐదేళ్ల పాలనలో సగం కాలానికే పరిమితమైన మంత్రి పదవులు, అనుభవం వచ్చేసరికి పదవుల నుంచి వైదొలిగిపోవడం ఆ పార్టీ నేతలు లేని అనారోగ్యానికి చేదు గుళికలు మింగిన చందాన సందిగ్ధ వ్యవస్థ నడుస్తోంది.ఓవైపు పార్టీ అధినేత వింత పోకడలు, మరోవైపు వారసుల ఇంటి పేరుతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వారసత్వ రాజకీయం, ఒకే ఇంట్లో రాజకీయాలకు వేదిక కావడం వంటి అంశాలపై వ్యతిరేకిస్తున్న జగన్ ఆలోచన విధానాలు ఇష్టం లేకపోయినా ఆమోదించాల్సిన దుస్థితి నేతల్లో ఏర్పడింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాలు ఈ విధంగా ఉంటే ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ చాప కింద నీరులా 2024 ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతుంది. జగన్ ప్రభుత్వంలో నేతల అసంతృప్తిని, వారసుల ప్రాధాన్యతను ఉపయోగించుకొని ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుంది. ఈ క్రమంలో రాజకీయ వారసులు లేని నేతల్లో ఒక విధమైన అభద్రతాభావం ఉంటే రాజకీయ వారసులు ఉన్న నేతల్లో మరో విధమైన ఒత్తిడి కొనసాగుతోంది.రాబోయే ఎన్నికల్లో తమ రాజకీయ భవిష్యత్తు ఏ విధంగా ఉండబోతుందోనని అధికార పార్టీ నేతలు ఆందోళనకు గురవుతున్నారు. నాయకులను సంక్షేమ పథకాల ప్రచారానికే పరిమితం చేసిన జగన్ ఆలోచన ఏ విధంగా మారుతుందోనని నేతల బిక్కుబిక్కుమని గడుపుతున్నారు.వైసిపి పార్టీ విధానాలతో ఆ పార్టీ నేతల వారసులు తమ భవిష్యత్తు కోసం తీవ్రంగా ఆలోచనలు చేస్తున్నారు. తమకు అవకాశాలు లేనట్లయితే ఏదో ఒక దారిలో తమ రాజకీయ రంగ ప్రవేశానికి దారులు వెతుకుతున్నారు. ఉన్న పార్టీలో భవిష్యత్‌కి గ్యారెంటీ లేకపోవడంతో ప్రతిపక్ష తెలుగుదేశం, జనసేన, బీజేపీ వైపు వారసుల చూపు మరలుతోంది.ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో చంద్రబాబుతో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కుమారుడు బూడి రవి భేటీ కావడం ఫోటోలు దిగడం కొత్త రాజకీయాలకు తెర లేపుతుందనడంలో సందేహం లేదు. తండ్రి కీలకమైనటువంటి పదవిలో ఉన్నప్పటికీ కూడా కుమారుడు ప్రతిపక్ష పార్టీ నేత చంద్రబాబు నాయుడుతో ఫోటోలు దిగడం ఎటువంటి పరిణామాలకు దారి తీస్తుందో చూడాల్సి ఉంది. ప్రధానంగా ఉత్తరాంధ్రలో జరుగుతున్నటువంటి ఈ తరహా పరిణామాలను వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఏవిధంగా పరిగణలోకి తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# విద్యార్థులతో అంబటి రాయుడు మమేకం


**గుంటూరు, జూన్ 30 :**

గత కొద్ది రోజులుగా క్రికెటర్ అంబటి రాయుడు రాజకీయ రంగంవైపు అడుగులు వేస్తున్నట్లుగా కనిపిస్తున్న సంగతి తెలిసిందే. కొద్ది వారాల క్రితం అంబటి రాయుడు ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కూడా కలిశారు. అదే సమయంలో ఐపీఎల్‌కు కూడా రిటర్మెంట్ ప్రకటించారు. దీంతో ఆయన ప్రజా సేవ కోసమే బయలుదేరుతున్నారనే వాదన మరింత బలపడింది.తాజాగా అంబటి రాయుడు విద్యార్థులను కలిసి వారితో మాట్లాడడం ఆసక్తి కలిగించింది. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు మండలం ముట్లూరు గ్రామంలో అంబటి రాయుడు పర్యటించారు. తొలుత పునీత శౌరివారి పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. ఫాదర్ మార్నేని దిలీప్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్థానిక శౌరివారి జిల్లా పరిషత్ హై స్కూలును సందర్శించారు. పాఠశాల ప్రారంభం అయిన నాటి నుంచి అక్కడ ఏర్పడ్డ వసతులు, ఇటీవలి పదో తరగతి ఫలితాల గురించి ప్రధానోపాధ్యాయుడు జోస్పిన్ ను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం జగనన్న గోరుముద్ద పథకంలోని భోజనం తిన్నారు.అనంతరం అంబటి తిరుపతి రాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రజాసేవకు వచ్చినప్పుడు ఏ ప్రాంతంలో ఏయే పనులు అవసరాలు ఉన్నాయో తెలుసుకునేందుకు పర్యటిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్ ప్రణాళికను కొద్ది నెలల్లో చెబుతానని అన్నారు. జిల్లాలో ప్రతి ప్రాంతం, ప్రతి ఊరు తిరుగుతున్నానని అన్నారు. వాటిని ఒక ప్రణాళిక ప్రకారం నెరవేర్చుకుంటూ వెళ్తానని అన్నారు. అందుకోసమే అన్ని గ్రామాల్లో పర్యటిస్తున్నానని, అందరి సమస్యలు తెలుసుకుంటానని వివరించారు.

# జూలై నుంచి జనాల్లోకి చంద్రబాబు...

**తిరుపతి, జూన్ 30 :**

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ వ్యవహారాల్లో స్పీడ్ పెంచారు. నియోజకవర్గాలకు ఇంచార్జిలను నియమించడంతో పాటు అంతర్గత విభేదాలన పరిష్కరించడాని కసరత్తు చేస్తున్నారు. జులై రెండో వారం నుంచి మళ్లీ జనంలోకి వెళ్లేందుకు ప్రణాళిక రూపొందించారు.టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ వ్యవహారాల్లో దూకుడు పెంచారు. నియోజకవర్గాలకు ఇంచార్జ్‌ల నియమించడంతో పాటు, క్షేత్రస్థాయిలో నేతల గ్రాఫ్ పై సమీక్షలు నిర్వహిస్తున్నారు. నాయకుల మధ్య విభేదాలను పరిష్కారించడం, పార్టీలో చేరికలు, భవిష్యత్ కు గ్యారెంటీ పై ప్రచార కార్యక్రమం వంటి అంశాలపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కసరత్తు చేస్తున్నారు.ఎన్నికలు మరో 9నెలల దూరంలోకి వచ్చేయడంతో నియోజకవర్గ ఇంచార్జ్ ల నియామకంపై టీడీపీ అధినేత చంద్రబాబు దృష్టి పెట్టారు. అసెంబ్లీ ఇంచార్జ్‌లతో రెండో దఫా రివ్యూలు పూర్తి చేశారు. నియోజకవర్గాల్లో ఇంచార్జ్ ల నియామకాన్ని వేగవంతం చేశారు. ఇప్పటికే 43 అసెంబ్లీ ఇంచార్జ్‌లతో రెండో దఫా సమీక్షలు పూర్తి చేశారు.ఇంచార్జ్ ల నియామకంపై కొన్ని స్థానాల్లో నెలకొన్న ప్రతిష్టంభనకు ముగింపు పలుకుతూ నిర్ణయాలు తీసుకున్నారు. సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి కన్నా లక్ష్మీ నారాయణను ఇంచార్జ్ గా నియమిస్తూ కొద్ది రోజుల క్రితం నిర్ణయించా?రు. ఇటీవల జి.డి నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ గా వి.ఎం. థామస్, పూతలపట్టు ఇంచార్జ్ గా కలికిరి మురళీ మోహన్‌లను నియమించారు.వర్గ పోరు ఉన్న స్థానాలపైనా పార్టీ అధినేత ఫోకస్ చేశారు. గోపాలపురం నియోజక వర్గంలో పార్టీ నేతల మధ్య విభేదాలకు ముగింపు పలకేందకు చంద్రబాబు చర్యలు ప్రారంభించారు. గోపాలపురం ఇంచార్జ్



వెంకటరాజు, పార్టీ నేత బాపిరాజులకు పిలుపు అందింది.గుంటూరు జిల్లా ప్రత్తిపాడు (ఎస్సీ) స్థానానికి ఇటీవలి వరకూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రామాంజనేయులు రేసులో ముందున్నారు. కానీ తాజాగా సమీకరణలు మారినట్లు కనిపిస్తోంది. ఆయన అల్లుడు రాజేశ్ ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గంలో తెరపైకి వచ్చారు. బుధవారం ఆయన ఇక్కడ చంద్రబాబును కలిసి మాట్లాడారు. రామాంజనేయులు కూడా విడిగా అధినేతను కలిశారు. ఈ కుటుంబంలో ఎవరో ఒకరికే అవకాశం వస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజు, పశ్చిమ గోదావరి జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజును ఆయన బుధవారం పిలిపించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును మార్చి వెంకటరాజును నియమించడంపై బాపిరాజు అసంతృప్తితో ఉన్నారు. నియోజకవర్గ నేతలను పిలిపించి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకోండి. ఆ తర్వాత మీరు ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటాను' అని బాపిరాజు ఆయనతో చెప్పినట్లు తెలుస్తోంది .నియోజకవర్గంలో సమస్యలను చక్కదిద్దే బాధ్యతను ఒకరిద్దరు సీనియర్ నేతలకు అప్పగించే అవకాశం ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌సీవీ నాయుడు చేరికను నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి మొదట వ్యతిరేకించారు. చంద్రబాబు పిలిపించి మాట్లాడాక అంగీకారం తెలిపారు. ఎస్‌సీవీ నాయుడు గురువారం ఇక్కడ అధికారికంగా టీడీపీలో చేరనున్నారు. విభేదాలున్న ఇంకో రెండు నియోజకవర్గాలపై త్వరలో సమావేశాలు జరుగనున్నాయి.మరోవైపు పార్టీలో చేరికలపైనా పార్టీ అధినేత దృష్టిపెట్టారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్ సివి నాయుడును టీడీపీలో చేర్చుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించిన హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై ప్రజల్లోకి వెళ్లేందుకు చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారు. వచ్చే నెల మొదటి లేదా రెండో వారం నుంచి భవిష్యత్ కు గ్యారెంటీ పై జిల్లాల్లో చంద్రబాబు పర్యటనలకు ప్రణాళికలు రూపొందించారు. .'ఇదేం ఖర్మ కార్యక్రమం' కింద ఆయన రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించారు. 13 లోక్‌సభ స్థానాల్లో 29 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఆయన పర్యటనలు సాగాయి. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, టీడీపీ మేనిఫెస్టో హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మరో విడత పర్యటనలకు ఆయన ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. జూలై రెండో వారం నుంచి ఆయన పర్యటనలు ప్రారం భం కావచ్చని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.యువగళం పాదయాత్ర ఒకవైపు....భవిష్యత్ కు గ్యారెంటీ పై చంద్రబాబు ప్రచార యాత్రలు మరోవైపు ఉండేలా ప్రణాళిక సిద్దం చేశారు. ఇప్పటికే ఐదు జోన్లలో భవిష్యత్ కు గ్యారెంటీ నేతల చైతన్య రథ యాత్రలు నిర్వహించారు. ఇన్‌చార్జులు మరింత చురుగ్గా పనిచేయడానికి చంద్రబాబు నిర్వహిస్తున్న సమీక్షలు ఉపకరిస్తున్నాయని టీడీపీ వర్గాలు అంటున్నాయి. అధినేత తమను గమనిస్తున్నారని తెలియడంతో ఇన్‌చార్జులు కూడా క్రియాశీలమయ్యారని పార్టీ నేతలు చెబుతున్నారు.

# హైదరాబాద్ లో హైటెక్ మోసాలు..

**హైదరాబాద్, జూన్ 30 :**

టెక్నాలజీ అనేది మన రోజు వారి జీవితంలో భాగమైంది. దీని వాడకం వల్ల ఎన్ని ఉపయోగాలున్నాయో.. అంతకు రెట్టింపు నష్టాలు కూడా ఉన్నాయి. ఈ డిజిటల్ ప్రపంచంలో.. సైబర్ స్టాకింగ్, సైబర్ దోపిడి, సైబర్ బెదిరింపు, సైబర్‌సెక్స్ ట్రాఫికింగ్ వంటి అనేక మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇదొక మయ ప్రపంచం.. ఆన్‌లైన్ మోసాలు, నేరాలు, వేధింపులపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే జీవితాలు ప్రమాదంలో పడే అవకాశముందని పోలీసులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా ఎక్కడో ఓ చోట ఆన్ లైన్ మోసాలు జరుగుతునే ఉన్నాయి.తాజాగా ఈజీ మనీ సంపాదించుకోవచ్చనే ఆశ చూపిస్తూ.. హైదరాబాద్ కు చెందిన ఇద్దరు వ్యక్తుల నుంచి దాదాపు రూ.87లక్షలను సైబర్ నేరగాళ్లు కాజేశారు. హైదరాబాద్ నగరంలోని సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అస్మాబాద్ కు చెందిన ఓ వ్యక్తికి ఆన్‌లైన్‌లో రాండీ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. తనని తాను ఆస్ట్రేలియా కంపెనీ హైపర్‌వర్త్ ప్రతినిధిగా పరిచయం చేసుకున్నాడు. తమ కంపెనీలో పెట్టుబడులు పెడితే.. అతి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పాడు. అతడి నుంచి కొంత మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టించాడు.మొదట్లో లాభాలు ఇస్తూ నమ్మకం కలిగేలా సదరు సైబర్ నేరగాడు.. ఈ క్రమంలో ఎక్కువ డబ్బులు పెట్టుబడి పెడితే.. ఇంకా ఎక్కువ లాభాలు సంపాదించవచ్చని నమ్మించాడు.. దీంతో ఆ బాధితుడు ఏకంగా రూ.50లక్షలు ఒక్కసారిగా పెట్టుబడి పెట్టాడు. ఇదే సమయంలో మరో బాధితుడికి మయాంక్ అనే వ్యక్తి పరిచయమ్యాడు. ఆ వ్యక్తికి కూడా ఇదే తరహాలో లాభాలను చూపాడు. అతడిని కూడా నమ్మించి.. రూ.12 లక్షలను పెట్టుబడిగా పెట్టించుకున్నాడు. వారు పెట్టుబడి పెట్టిన మరుక్షణం నుంచి ఇటు రాండీ గానీ, అటు మయాంక్ గానీ స్పందించలేదు. దీంతో తాము మోసపోయామని గ్రహించిన బాధితులు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# మళ్లీ దళిత బంధు దరఖాస్తులు

**హైదరాబాద్, జూన్ 30:**

కొద్దిరోజుల కిందటే దళితబంధు పథకం రెండో విడత అమలుకు తెలంగాణ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. అయితే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఎలా ఉంటుందనే దానిపై మాత్రం క్లారిటీ రావటం లేదు.

దళితబంధు... హు?జురాబాద్ ఉపఎన్నికల వేళ తీసుకొచ్చిన ఈ స్కీమ్ ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నారు. తొలి విడతలో భాగంగా... దాదాపు 35వేలకు మందికి అందజేశారు. అయితే స్థానిక ఎమ్మెల్యేలకు లబ్ధిదారుల ఎంపిక బాధ్యతలను అప్పగించటం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కేవలం అధికార పార్టీకి చెందిన కార్యకర్తలకే దళితబంధు ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. ఇదే అంశంపై పలువురు హైకోర్టును కూడా ఆశ్రయించారు. దీనిపై విచారించిన న్యాయస్థానం.... ఎమ్మెల్యేల ప్రమేయంపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఎంపిక బాధ్యతలతో వారి ప్రమేయమే ఉండొద్దని స్పష్టం చేసింది. అయితే తాజాగా రెండో విడతకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఈసారి కూడా పాత పద్ధతినే పాటిస్తారా...? అలా చేస్తే దరఖాస్తు విధానం ఉంటుందా...? హైకోర్టు ఆదేశాలు ఉన్న నేపథ్యంలో... ఎంపిక ఎలా ఉండబోతుందనేది చర్చనీయాంశంగా మారింది.రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 1.30లక్షల దళిత కుటుంబాలకు పథకాన్ని అందించాలని సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు దళితబంధు రెండో విడత పథకం అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచిస్తూ ఎస్సీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో నియోజకవర్గానికి 1,100 మంది చొప్పున హుజూరాబాద్ మినహా మిగతా 118 నియోజకవర్గాలు కలిపి మొత్తం 1,29,800 యూనిట్లను అందించనున్నారు. లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను జిల్లా కలెక్టర్లకు అప్పగిస్తున్నట్లు కార్యక్రమ అమలు ఆదేశాల్లో ఎస్సీ సంక్షేమశాఖ పేర్కొంది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎంపిక చేయాలని సూచించింది.రెండో విడత దళితబంధుకు సంబంధించి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తుందా లేదా అనేది క్లారిటీ లేదు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అంటే... నేరుగా ఎంపిక చేస్తారా...? దరఖాస్తులను స్వీకరించి... పరిశీలించిన తర్వాత ప్రకటిస్తారా అనేది తేలాల్సి ఉంది. అయితే దరఖాస్తు విధానం లేకుండా ఎలా గుర్తిస్తారని దళితబంధు ఆశిస్తున్న కుటుంబాలు ప్రశ్నిస్తున్నాయి. దళితబంధు పోర్టల్ ద్వారా ఎంపిక, పరిశీలన, యూనిట్ల మంజూరు ఉంటుందని పేర్కొన్నప్పటికీ.... అధికారికంగా మార్గదర్శకాలు వెలువడని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు అక్రమాలకు పాల్పడ్డారన్న వార్తలు రావటం... స్వయంగా కేసీఆర్ హెచ్చరించటం వంటివి కూడా జరిగాయి. ఇలాంటి నేపథ్యంలో... రెండో విడత దళితబంధు లబ్దిదారుల ప్రక్రియ ఏ విధంగా ఉండబోతుందనే దానిపై మాత్రం స్పష్టత కరువైందన్న టాక్ వినిపిస్తోంది. ఈ అంశంపై సర్కార్ నుంచి క్లారిటీ వస్తే? ఎంపిక ప్రక్రియ తేలనుంది.

# తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భం

**ప్రత్యేక పోస్టల్ కవర్ ను విడుదల చేసిన**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్**

హైదరాబాద్ అబిడ్స్ లోని డాక్ సదన్, చీఫ్ పోస్ట్ మాస్టర్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్రంపై ప్రత్యేక పోస్టల్ కవర్ అవిష్కరణ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి 9 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేకమైన పోస్టల్ కవర్ను విడుదల చేసుకోవడంతో పాటు నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రాంతంలోని 'బావాపూర్ కుర్రు' గ్రామంలో తెలంగాణలో బౌద్ధ సంప్రదాయాన్ని గుర్తుచేసుకుంటూ.. ఓ పోస్టు కార్డును ఆవిష్కరించుకుంటున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోస్టల్ కవర్, పోస్టు కార్డు ఆవిష్కరణ కార్యక్రమాలు తెలంగాణ చరిత్రను, సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయి.

తెలంగాణలో బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబించే 5వ శతాబ్దం నాటి ప్రాంతాలను గుర్తుచేసుకోవడం దీన్ని ఓ పోస్టు కార్డు ఆవిష్కరణ ద్వారా మరోసారి మన సమాజానికి గుర్తుచేసే ఈ ప్రయత్నాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు.



తెలంగాణ పోస్టల్ శాఖ 5 పోస్టు కార్డుల సెట్ను విడుదల చేయడం సంతోషకరం.మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా పోస్టల్ శాఖ ద్వారా ఇలాంటి ప్రయత్నాలు ఇకపైనా కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు.

బ్యాంకులు లేని చోట సేవింగ్స్ విషయంలో, ఇతర లావాదేవీల విషయంలో పోస్టాఫీసులు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. ప్రజల భాగస్వామ్యం ఉంటే ఏదైనా సాధ్యమే అని ప్రధాని చాలా బలంగా నమ్ముతారు. అందుకే ప్రభుత్వ కార్యక్రమాల్లో, సంక్షేమ పథకాల్లో.. ఇలా దేనిలోనైనా.. ప్రజలతో మమేకమై.. వారిని భాగస్వాము?లుగా చేయాలని అప్పుడే అనుకున్న ఫలితాలు సాధించగలమని చెబుతారని అన్నారు.

పోస్టాఫీసు సిబ్బంది ద్వారా 10వేలకు పైగా వర్చువల్ ఫ్లాగ్స్ పిన్ అయ్యాయి. ఇప్పటివకు జరిగిన 5 రోజ్గార్ మేళాల ద్వారా మన తెలంగాణలోనే 435 పోస్టులు.. పోస్టాఫీసు శాఖలో భర్తీ అయ్యాయి. పోస్టాఫీసుల సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మారుమూల ప్రాంతాలకు సేవలను అందించాలన్నది మోదీ గారి ప్రయత్నం సపలమైంది అంటే అది మోదీ గారి సంకల్పం మాత్రమే నని అన్నారు.

ఈ రోజు ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుంది అది మోదీ న్యాయకత్వానికి నిదర్శనం. భారత్ అభివృద్ధి లో మీ సహకారం ఉద్యోగస్తుల సహకారం అమోఘం అని చెప్పాలి. తెలంగాణ లో సైతం అద్భుతమైన జాతీయరహదారుల నిర్మాణం జరిగింది. ప్రతిష్టాత్మకమైన ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టం దానికి సమాంతరంగా ఔటర్ రైల్ రింగ్ ప్రాజెక్ట్ కు ఆమోదం లభించిందని అన్నారు.

# గుండెపోటుకు గురై వీఆర్వో ఆకస్మిక మృతి

**పత్తికొండ**

పత్తికొండ పట్టణానికి చెందిన వీఆర్వో సుధాకర్ ఆకస్మికంగా గుండెపోటుకు గురై మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. శుక్రవారం తిరుపతిలో ఆకస్మికంగా గుండెపోటుకు గురై సుధాకర్ మృతి చెందాడని, సుధాకర్ కుమారుడు తిరుపతిలో విద్యాభ్యాసం చేస్తున్నందున కుమారున్ని చూడటానికి వెళ్లిన సుధాకర్ అక్కడ గుండెపోటుకు గురైనట్లు తెలుస్తోంది. సుధాకర్ పత్తికొండ మండలంలో వీఆర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. పలు సంవత్సరాలుగా సుధాకర్ రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్నాడు. సుధాకర్ మృతికి వీఆర్వోల సంఘంగ్రాఘ్భంతి, సంతాపం వ్యక్తం చేసింది.

## ఓవైసీవి బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు

**నిజామాబాద్**
ఎంఐఎం నేత అసదుద్దున్ ఓవైసీ వ్యాఖ్యలపై బోధన్ ఎమ్మెల్యే షకీల్ స్పందించారు. అసదుద్దున్ బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేస్తున్నారు. ఎన్నికలు రాగానే ఆయన నైజం భయటపడుతోంది. ఎన్నికల్లో చూసుకుంటామని బెదిరిస్తే భయపడే వారు లేరు. దమ్ముంటే ముందు నుండి కొట్లాడండి.. వెనక నుండి కాదు. నేనేవరి మీద తప్పుడు కేసులు పెట్టలేదు. నా మీద ఎంఐఎం కౌన్సిలర్లు ముమ్మాటికీ హత్య యత్నం చేశారు. జైల్లో ఉన్న నిందితులపై సంఘ విద్రోహ,దొంగతనం, రౌడీయిజం, మర్డర్, ఇలా వారిపై చాలా కేసులున్నాయి. బోధన్ బిఆరెస్ నేత శరత్ రెడ్డి, ఎంఐఎం నేతలు కలిసి నాపై కుట్రలు చేస్తున్నారని అయన ఆరోపించారు.

## రెండు కంటైనర్ల ఢీ..ఇద్దరు సజీవ దహనం

**మెదక్**

మెదక్ జిల్లా నార్సింగి మండలం కాస్లాపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు కంటైనర్ లారీలు ఢి కొన్న ఘటనలో ఇద్దరు సజీవ దహనం అయ్యారు. రెండు లారీలు ఢీకొనడంతో ఒక లారీలో మంటలు చెలరేగాయి. ఓ కంటైనర్ లారీలో గ్యాస్ సిలిండర్ ఉండడంతో మంటలు తీవ్రంగా వ్యాపించాయి. మంటలు భారీ ఎత్తున ఎగసిపడడంతో మంటలు ఆర్పటానికి అగ్నిమాపక సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారు.

## మాజీ ఎమ్మెల్యే పాయం ధర్నా

**మణుగూరు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఆర్టీసీ బస్ డిపో ముందుమాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ధర్నాక దిగారు. జూన్ 2 న ఖమ్మం వేదికగా జరిగే కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభకు బస్సులు ఇవ్వాలని డిమాండ్ చేసారు. సభ విజయవంతం అవుద్దని కుట్రతోని బస్సు లు ఇవ్వకుండా రవాణా శాఖ మంత్రి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపధ్యంలో పోలీస్ లకు మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు తీవ్ర వాగ్వివాదం జరిగింది.


## భార్యను కత్తితో పొడిచిన భర్త

**ములుగు**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో దారుణం చోటు చేసుకుంది. శ్యామల భర్త అనిల్ ప్రెగ్నెన్సీ తో ఉన్న భార్యని కత్తితో పొడిచి డబ్బులు లాక్కొని పారిపోయాడు. విషయం తెలుసుకున్న ములుగు జిల్లా డిసిపివో ఓంకార్ బృందం ఆధ్వర్యంలో అంబులెన్స్ ద్వారా అత్యవసర చికిత్స నిమిత్తం ములుగు ఏరియా హాస్పిటల్ కి తరలించారు. పిల్లలను సాకలేక తనను కత్తితో పొడిచి డబ్బులు లాక్కొని పోయాడని భార్య శ్యామల తెలిపింది. ములుగు ఏరియా హాస్పిటల్ లో చికిత్స చేస్తున్నామని వైద్యులు వెల్లడించారు. ఐదుగురు ని పిల్లల్ని సఖి సెంటర్ కి ఐసిడిఎస్ బృందం తరలించింది.

## ముదురుతున్న ట్వీట్ వివాదం

**సిద్దిపేట**
తెలంగాణ బీజేపీ లో మాజీఎంపి జితెందర్ రెడ్డి చేసిన ట్వీట్ వివాదమయిన సంగతి తెలిసిందే. అయన ట్వీట్ పై ఎమ్మెల్యే ఈటల రాజేందర్ శుక్రవారం స్పందించారు. ప్రజ్ఞపూర్ హరిత హోటల్ దగ్గర ఆగిన సందర్భంగా మీడియా వారు అడిగిన ప్రశ్నలకు ఈటల రాజేందర్ సమాధానం ఇచ్చారు. జితేందర్ రెడ్డి ఎందుకు ట్వీట్ చేశారో.. ఆయన ఉద్దేశ్యం ఏంటో ఆయననే అడగాలి. వయసు, అనుభవం ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. ఏదీ పడితే అది మాట్లాడకూడదు. ఎవరి గౌరవంకు భంగం కలగకుండా చూసుకోవాలి. ఎవరి స్వేచ్ఛా, గౌరవం తగ్గించకూడదని అన్నారు.

## వివాహిత మృతి

**కరీంనగర్**

కరీంనగర్ భగత్ నగర్ 12 వ డివిజన్ లోని అపార్ట్ మెంట్ లో అనుమానాస్పద స్థితిలో వివాహిత సరిత అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. మృతురాలి భర్త రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని సమాచారం. స్థానికుల సమాచారం మేరకు వన్ టౌన్ పోలీసులు అపార్ట్మెంట్ వద్దకు చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. సరిత మృతి పట్ల మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.

## వరినాట్లు వేసిన ఎమ్మెల్యే చిరుమర్తి

**యాదాద్రి**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మహిళలతో కలిసి వరి నాట్లు వేసారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలపై వరి నాట్లు వేస్తున్న మహిళలతో ఎమ్మెల్యే చిరుమర్తి మాటామంతి చేసారు. తమ దగ్గరకు ఎమ్మెల్యే రావడంలో మహిళలు జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేసారు. ఎమ్మెల్యే చిరుమర్తి సాదాసీదాతనం చూసి మహిళలు, గ్రామస్థులు ఆశ్చర్యపడ్డారు.

# సిమ్లా టూ బెంగళూరు-టార్గెట్ 2024

**న్యూఢిల్లీ, జూన్ 30 :**

టార్గెట్ 2024గామరోసారి కలిసేందుకు రెడీ అవుతున్నారు. బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా మరోసారి కలిసేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ముందు అనుకున్నట్లుగా సిమ్లా కాకుండా కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రంలో పెట్టేందుకు ప్లాన్ చేశారు. మోదీకి వ్యతిరేకంగా ప్రధాన ఎజెండాగా విపక్షాలు రెండోసారి కలుస్తున్నాయి. ఈ భేటీలో 17కుపైగా పార్టీలు పాల్గొన్ననున్నాయి. ఒకే మాట, ఒకే బాట అన్నట్టుగా విపక్ష నేతలంతా గళం విప్పుతున్నారు. తమ పార్టీ సిద్ధాంతాలు వేరైనా బీజేపీని ఓడించడమే ప్రస్తుతమున్న ఏకైక లక్ష్యమని అంటున్నారు. విపక్షాల ఐక్యత తదుపరి సమావేశం ఇప్పుడు బెంగళూరులో జూలై 13-14 తేదీల్లో జరగనుంది. ఈ విషయాన్ని ఎన్సీపీ అధినేత శరద్ పవార్ ప్రకటించారు. ముందుగా ఈ సమావేశం జూలై 10-12 తేదీల్లో సిమ్లాలో జరగాల్సి ఉంది. పూణెలో జరిగిన ఓ కార్యక్రమంలో జూన్ 23న జరిగిన సమావేశాన్ని పవార్ ప్రస్తావిస్తూ.. పాట్నాలో విపక్షాల సమావేశం తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళనకు గురయ్యారని ప్రకటిచారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన ఈ సమావేశంలో 15 ప్రతిపక్ష పార్టీల నేతలు పాల్గొన్నాయి. ఈ సమావేశానికి అన్ని పార్టీల నేతలు సంఘీభావం తెలిపాయి. ఈ క్రమంలోనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ప్లాన్ చేశాయి. ఈ సమావేశం తర్వాత, వచ్చే నెల అంటే జూలైలో సిమ్లాలో విపక్షాల ఐక్యత తదుపరి సమావేశం జరుగుతుందని ముందే ప్రకటించాయి. కానీ ఇప్పుడు అంతా కలుసుకునే స్థలం మాత్రం మారింది. ఇప్పుడు ఈ సమావేశం సిమ్లాలో కాకుండా బెంగళూరులో జరుగు తుందని తాజాగా పవార్ ప్రకటించారుస మావేశానంతరం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మాట్లాడుతూ నేతలం దరితో మంచి సమావేశం జరిగిందని అన్నారు. విపక్షాలన్నీ కలిసి ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నాయి. ఈ సమావేశానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ సహా పలువురు ప్రతిపక్ష నేతలు హాజరయ్యారు. విపక్షాల ఐక్య సమావేశం అనంతరం ఆర్డినెన్స్ విషయంలో ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కాంగ్రెస్ హాజరయ్యే సభలో మేం ఉండబోమని ఆప్ ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఆర్డినెన్స్‌పై కాంగ్రెస్ తన వైఖరిని స్పష్టం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. మరోవైపు విపక్షాల ఐక్యవేదికపై బీజేపీ నేతలు విరుచుకుపడ్డారు. వీరిది స్వార్థ కూటమి అని మండిపడ్డారు. విపక్ష పార్టీలకు ఎవరి ఆలోచన వారికి ఉందని విమర్శించింది.

# గవర్నర్ వర్సెస్ సీఎం...

**చెన్నై, జూన్ 30:**

గవర్నర్ ఆర్ ఎన్ రవి తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి స్టాలిన్ ఆగ్రహంతో ఉన్నారు. అర్ధరాత్రి గవర్నర్‌కు లెటర్ రాసిన స్టాలిన్...మంత్రి సెంథిల్ బాలాజీ తొలగింపు అంశాన్ని ప్రస్తుతానికి హోల్డ్ చేస్తున్నట్టు చెప్పారు. అటార్నీ జనరల్ సంప్రదించి న్యాయసలహా తీసుకుంటున్నట్టు వివరించారు. ఉద్యోగాలకు నోటు కేసులో అరెస్టైన మంత్రి వి.సెంథిల్ బాలాజీని మంత్రివర్గం నుంచి తప్పిస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. మనీలాండరింగ్ సహా పలు అవినీతి కేసుల్లో సెంథిల్ బాలాజీ తీవ్రమైన క్రిమినల్ ప్రొసీడింగ్స్ ఎదుర్కొంటున్నారని రాజ్ భవన్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. మంత్రిగా తన పదవిని దుర్వినియోగం చేయడం ద్వారా దర్యాప్తును ప్రభావితం చేస్తున్నారని, న్యాయ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించింది గవర్నర్ కార్యాలయం. ప్రస్తుతం ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు చేస్తున్న ఓ క్రిమినల్ కేసులో ఆయన జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. గవర్నర్ ఆదేశాలను ప్రభుత్వం చట్టపరంగా సవాల్ చేస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు. ఒక మంత్రిని మంత్రివర్గం నుంచి తొలగించే అధికారం గవర్నర్ రవికి లేదని స్టాలిన్ అన్నారు. దీనిపై ప్రభుత్వం న్యాయపరంగా ఎదుర్కొంటామన్నారు. 2011 నుంచి 2014 వరకు అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో రవాణ శాఖ మంత్రి ఉన్న సెంథిల్ బాలాజీ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేశారని కేసు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేశారని జూన్ 14న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసింది. అరెస్టు సందర్భంగా నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఛాతీలో నొప్పి రావడంతో సెంథిల్ బాలాజీని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న టైంలో సెంథిల్ బాలాజీని అరెస్టు చేయడం చట్టవిరుద్ధమని ఆయన భార్య మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీన్ని విచారించిన హైకోర్టు మంత్రి సెంథిల్ బాలాజీని తదుపరి చికిత్స కోసం కావేరీ ఆసుపత్రికి తరలించేందుకు అనుమతించింది. దీంతో కోర్టు సెంథిల్ బాలాజీకి ఈ నెల 12 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈలోగా సెంథిల్ బాలాజీ వద్ద ఉన్న శాఖలను మంత్రులు తంగమ్ తెన్నరసు, ముత్తుస్వామికి కేటాయించింది ప్రభుత్వం. ఆయనను పదవి నుంచి మాత్రం తొలగించలేదు. సెంథిల్ బాలాజీని శాఖలు లేని మంత్రిగా కొనసాగిస్తామని తమిళనాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శాఖలు లేని మంత్రిగా కొనసాగేందుకు గవర్నర్ నిరాకరించడంతో వివాదం మొదలైంది. దీంతో సెంథిల్ బాలాజీని మంత్రి పదవి నుంచి తొలగిస్తూ గవర్నర్ ఆర్ ఎన్ రవి ఉత్తర్వులు జారీ చేశారు. సెంథిల్ బాలాజీని మంత్రివర్గం నుంచి గవర్నర్ తొలగించడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. దీనిని సీఎం స్టాలిన్ సహా పలువురు అధికార పార్టీ నేతలు ఖండించారు. గవర్నర్‌కు అలాంటి అధికారమే లేదని స్పష్టం చేస్తున్నారు. దీన్ని న్యాయపరంగానే ఎదుర్కొంటామని తెలియజేస్తున్నారు.

# విశాఖ 2 కాకినాడ..2 గంటలు

**విశాఖపట్టణం, జూన్ 30**

పోలీసు నియంత్రిత గ్రీన్ ఛానెల్ ద్వారా కాకినాడ అపోలో ఆసుపత్రి నుంచి విశాఖపట్నం కిమ్స్ ఆసుపత్రికి మానవ మూత్రపిండాలను సకాలంలో చేర్చారు. పోలీసుల సహకారంతో దిగ్విజయంగా పూర్తిచేసిన ఈ టాస్క్ ద్వారా సకాలంలో మూత్రపిండాలు నిర్దేశిత ఆసుపత్రికి చేర్చి ఆపరేషన్ విజయవంతంగా పూర్తిచేసినట్లు కాకినాడ అపోలో ఆసుపత్రి వైద్యులు తెలిపారు. దీనికి గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి సహకరించిన కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ అపోలో ఆసుపత్రి నుంచి గురువారం ఉదయం 11.45 గంటలకు మానవ మూత్రపిండాలతో ఓ అంబులెన్స్ బయలు దేరింది.. కాకినాడ నుంచి విశాఖపట్నం వెళ్లేవరకు ట్రాఫిక్, శాంతిభద్రతల విభాగ పోలీసుల సమన్వయంతో విశాఖపట్నం కిమ్స్ ఆసుపత్రికి మధ్యాహ్నం 1.45 గంటలకు కేవలం రెండు గంటల వ్యవధిలో అంబులెన్స్ చేరుకుంది. దీంతో కిడ్నీ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ విజయవతంగా పూర్తి అయ్యిందని ఆసుపత్రి వైద్యులు ఓ ప్రకటనలో వెల్లడించారు. గ్రీన్‌ఛానెల్ సక్రమంగా అమలుచేసిన పోలీసులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అభినందించారు. కాకినాడ అపోలో ఆసుపత్రిలో కొన్ని రోజులుగా బ్రెయిన్ డెడ్‌తో పోరాడుతున్న 55 ఏళ్ల మహిళ ఇక కోలుకునే అవకాశం లేదని ఆసుపత్రి వైద్యులు తేల్చి చెప్పారు. అయితే వైద్యుల సూచనపై ఆమె కుటుంబ సభ్యులు ఆమె రెండు కిడ్నీలను దానం చేసి ఇరువురి ప్రాణాలు కాపాడ్డానికి ముందుకు వచ్చారని తెలిపారు. దీంతో గురువారం ఆమె రెండు కిడ్నీలను వేరుచేసి ఒక కిడ్నీని కాకినాడ అపోలో ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఒకరికి అమర్చారు. మరొక కిడ్నీని విశాఖపట్నం కిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మరొకరికి అమర్చేందుకు కాకినాడ అపోలో ఆసుపత్రి నుంచి విశాఖపట్నం కిమ్స్ ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది. దీంతో ఆసుపత్రి వైద్యులు కాకినాడ ఎస్పీ సతీష్ కుమార్‌ను సంప్రదించడంతో కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లా పోలీసులను అనుసంధానం చేసి గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకున్నారని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. కాకినాడ అపోలో ఆసుపత్రిలోను, విశాఖపట్నం కిమ్స్ ఆసుపత్రిలోనూ చేసిన ఆపరేషన్లు విజయవంతం అయినట్లు తెలిపారు.

## బిజెపి కి తలనొప్పిగా మారిన రాజాసింగ్ సస్పెన్షన్ వ్యవహారం

**హైదరాబాద్ జూన్ 30**

బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సస్పెన్షన్ వ్యవహారం ఆ పార్టీకి తలనొప్పిగా మారింది. సస్పెన్షన్ తొలగించాలంటూ కార్యకర్తలు రాష్ట్ర నాయకత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. రాజసింగ్‌పై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని ఇప్పటికే పార్టీ హైకమాండ్‌కు రెండు సార్లు బండి సంజయ్ లేఖ రాశారు. రాజసింగ్ సస్పెన్షన్ వ్యవహారంపై విజయశాంతి ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. సస్పెన్షన్ ఎత్తివేత ఆలస్యమవుతోందని కార్యకర్తలు భావిస్తున్నారని విజయశాంతి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. సస్పెన్షన్ ఎత్తివేత ఆలస్యమైతే పార్టీకి నష్టం తప్పదని కార్యకర్తలు అంటున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో బీజేపీకి రాజసింగ్ సస్పెన్షన్ వ్యవహారం ఇబ్బందికరంగా మారింది. విజయశాంతి తన ట్వీట్‌లో ఏమన్నారంటే.."ఎమ్మెల్యే రాజాసింగ్ గారి సస్పెన్షన్ అంశంలో బీజేపీ నిర్ణయం కొంత ఆలస్యమవుతున్నట్లు మన కార్యకర్తలు అభిప్రాయపడుతున్నరు. అయితే, బండి సంజయ్ గారితో సహా రాష్ట్ర పార్టీ అంతా ఆ సస్పెన్షన్ తియ్యబడాలని మనఃపూర్వకంగా కోరుకుంటున్నము. ఆలస్యమైనట్లు కనిపించినా అంతిమ నిర్ణయం కచ్చితంగా అందరికీ మంచి చేసేదే అవుతుంది" అని విజయశాంతి ట్వీట్‌లో పేర్కొన్నారు.

## తల్లీ, పిల్లలు ఆత్మహత్య



**రాజన్న సిరిసిల్ల జిల్లా.**
ప్రేమించి పెళ్లి చేసుకున్న తొమ్మిదేళ్ల తర్వాత డబ్బుల కోసం వేధిస్తున్న భర్త తన భార్యను నాలుగు రోజుల క్రితం పుట్టింట్లో వదిలి వెళ్ళగా, రెండు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిన భార్య బోయినపల్లి మండలం కొదురుపాక మిడ్ మానేరులో తన ముగ్గురు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంది. వేములవాడ మండలం రుద్రవరం చెందిన రజిత, కరీంనగర్ కు చెందిన ఆలీని ప్రేమించి పెళ్లి చేసుకోగా వారికి ముగ్గురు పిల్లలు. గత రెండు సంవత్సరాలుగా రజితను పుట్టింటి నుండి డబ్బులు తేవాలని ఆలీ వేధించడం, రెండుసార్లు పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ కూడా జరిగింది. నాలుగు రోజుల క్రితం రజితను అలీ పుట్టింట్లో దించి, డబ్బులు తెస్తేనే తన వద్దకు రావాలని వెళ్ళిపోయాడు. రెండు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిపోయిన రజిత తన ముగ్గురు పిల్లలతో కలిసి మిడ్ మానేరు లో దూకి ఆత్మహత్యకు పాల్పడింది మృతుల్లో తల్లి రజిత, ఉస్మాన్ అహ్మద్ (14), అయ్యన్ (7), అశ్రజాబిన్ (5 నెలలు) ఈ సంఘటనపై బోయిన్పల్లి పోలీసులు మృతదేహాలను ఏరియా హాస్పిటల్ కి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## బోనాలపై మంత్రి తలసాని సమీక్ష

**హైదరాబాద్**
బోనాల సందర్భంగా అంబర్పేట్ మహంకాళి టెంపుల్ వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలనీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వివిధ శాఖల అధికారులతో పేర్కొన్నారు. ఆషాడ మాసం బోనాల పండుగ నిర్వహణ, ఏర్పాట్లపై అంబర్ పేట్ మహంకాళీ అమ్మ వారి ఆలయంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు, ఆలయ కమిటీ కార్యవర్గం, పోలిస్ శాఖతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మహంకాళి టెంపుల్ తో పాటు నియోజకవర్గంలో ఉన్న అన్ని దేవాలయాలలో సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారి చేశారు.

## దూదేకుల మీద వివక్షత వద్దు

ఆంధ్ర రాష్ట్రంలో ముస్లిం సోదరులకు ఇస్తున్నటువంటి షాది తోఫాలో ముస్లింలమని ఉండేవారికి వివక్షత చూపడం అన్యాయం దూదేకుల, పింజరి , నూర్ భాషా, లద్దాఫ్ అని రకరకాలుగా పిలువబడుచున్నాము. ఇందులోఎలాంటి వివక్షత లేదు. మేము కూడా నిఖాలే చేసుకుంటున్నాము. మాకు కూడా జిల్లా కాజీలే వివాహ సర్టిఫికెట్ ఇస్తున్నారు. అలాగే గ్రామ వలమాలే నిఖా చదివిస్తున్నారు. మరి మేము, వారు వేరు కాదు కదా. మరి ఈప్రభుత్వం మాకు వేరుగా చూడటం అన్యాయము.కావున ప్రభుత్వం ఎవరికైతే హిందువులకు పెళ్లి కానుక ఇచ్చినట్లు, మా దూదేకుల వర్గానికిఇచ్చి ఉంటే,ఇంకా ఇవ్వవలసినమొత్తాన్ని వెంటనే చెల్లించవలనని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము. అలాగేఇందులో అందరూ ఒకటేనని జీవో ఇవ్వవలసిందిగా, నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం దూదేకుల సంఘం ప్రెసిడెంట్ డి.గోకారి సాహెబ్ కోరారు.

## కోరుట్ల కోర్టు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా కొంపల్లి సురేష్

**కోరుట్ల**

కోరుట్ల కోర్టు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా న్యాయవాదికొంపల్లి సురేష్ ని నియమిస్తూ జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఆయన సేవలను మూడు సంవత్సరాల కాలం పాటు న్యాయవాదిని పెట్టుకొనే స్థోమత లేని పేదవారికి కోరుట్ల కోర్టు పరిధిలో ఉన్న కేసులని ఉచితంగా న్యాయ సహాయాన్ని లీగల్ ఎయిడ్ ద్వారా పొందవచ్చునని బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్ది నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బైరి విజయ్ కుమార్ లు తెలిపారు. సురేష్ నియామకం పట్ల పలువురున్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఫతేనగర్ గ్యాస్ లీక్

**హైదరాబాద్, జూన్ 30**
హైదరాబాద్ ఫతేనగర్ లో అమ్మోనియా గ్యాస్ లీకైంది. ఈ కారణంగా పదిహేను మంది అస్వస్థతకు గురయ్యారు. పైప్ లైన్ రోడ్డు చివరన చెత్త కుప్పల్లో చాలా కాలం నుంచి రెండు అమ్మోనియా గ్యాస్ సిలిండర్లు పడి ఉన్నాయి. అయితే వీటిని గమనించిన ఓ దొంగ.. గ్యాస్ సిలిండర్లకు ఉన్న ఇత్తడి వాల్వ్‌లు తీసుకునేందుకు ప్రయత్నించాడు. రాడ్డుతో కొట్టి మరీ సిలిండర్ వాల్స్ ను తొలగించబోయాడు. దాంతో సిలిండర్ నుంచి పెద్ద ఎత్తున అమ్మోనియా గ్యాస్ లీక్ అయింది. ఈక్రమంలోనే 15 మీటర్లకుపైగా గాల్లోకి గ్యాస్ వ్యాపించింది.

# రామగుండంలో అవిశ్వాస తీర్మానం

**కరీంనగర్, జూన్ 30:**

రామగుండం కార్పొరేషన్ లో గత కొద్ది రోజులుగా అధికార పార్టీ నేతల రహస్య సమావేశాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. రామగుండంలో 50 డివిజన్ లు ఉండగా 2020లో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీ 18 సీట్లు, కాంగ్రెస్11, బీజేపీ 6, ఫార్వర్డ్ బ్లాక్ 9, స్వతంత్రులు ఆరుగురు గెలుపొందారు. అయితే బీఆర్ఎస్ పార్టీ మేయర్ అభ్యర్థిగా అనిల్ కుమార్ ఉండగా బీజేపీ నుంచి 3, కాంగ్రెస్ నుంచి ఒక్కరు, స్వతంత్రులు, ఫార్వర్డ్ బ్లాకు చెందిన మొత్త 37 మంది అభ్యర్థుల మద్దతుతో ఎన్నికయ్యారు. అనిల్ కుమార్ మేయర్ గా ఎన్నికై కార్పొరేటర్స్ మేయర్ కు వ్యతిరేకంగా సమావేశమై బహిరంగంగానే కొంతమంది కార్పొరేటర్ లతో సన్నిహితంగా ఉండటంతో చాలా సార్లు అధికార పార్టీ విమర్శలు తమ డివిజన్స్ గుప్పించారు. ఇటీవల అభివృద్ధి పనుల ఆలస్యం, తదితర సమస్యల పరిష్కారానికి 11 మంది కార్పొరేటర్స్ ఫోరం అని మేయర్ కు వ్యతిరేకంగా ఏర్పాటు చేశారు. నూతన మున్సిపల్ చట్టం ప్రకారం అవిశ్వాస తీర్మానం పెట్టాలంటే కనీసం మూడేళ్ల పదవీకాలం పూర్తికావాల్సి ఉంది. దీంతో రోజులు ఆగిన అసంతృప్తులు నేడు మేయర్ లేని సమయంలో సమావేశం నిర్వహించి భవిష్యత్ ర్యాచరణ రూపొందిం చుకోవడం హాటాపిక్ గా మారింది, రామగుండంలో సోమారపు సత్యనారాయణ ఎమ్మెల్యే ఉన్నప్పుడు గత పాలకవర్గ సమయంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి మేయర్ కొంకటి లక్ష్మీనారాయణను పదవి నుంచి దింపి జాలి రాజమణికి పదవి కట్టబెట్టారు. అప్పుడు ఎమ్మెల్యే సత్య నారాయణ నెగ్గిపించారు. కాగా ప్రస్తుతం మేయర్ పనితీరుపై అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయం కాబట్టి రాజకీయం గా పెనుదుమారం రేపే అవకాశం ఉండటంతో అవిశ్వాసంపై ఎమ్మెల్యే విముఖత చూపుతున్నట్లు తెలుస్తోంది. మేయర్ ఎన్నికైన ప్రోద్బలంతోనే అవిశ్వాస తీర్మానం పెట్టి ఎమ్మెల్యే చందర్ సైతం అసంతృప్తిగానే ఉన్నా కార్పొరేషన్లో అవిశ్వాస తీర్మానం పెట్టడం చూపుత ఎన్నట్లు తెలుస్తోంది. మేయర్ గా ఎన్నికైన అనిల్ కుమార్ పనితీరుపై అనేక విమర్శలు న్నాయి. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు రహస్య సమావేశంలో పాల్గొని మేయర్ పనితీరుకు వ్యతిరేకంగా మాట్లాడుకున్న విషయం చర్చనీయాం శంగా మారింది. గత వారంలో ఎన్టీపీసీ రామగుండంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో డిప్యూటీ మేయర్తో పాటు 23 మంది కార్పొరేటర్లు సమావేశ మయ్యారు. పలు విషయాలపై మేయర్ సహకరించడం ప్రధాన ఆరోపణ గా పలువురు అధికారులు సమావేశం జరుగుతున్న సమయంలోనే ఎమ్మెల్యే తమ డివిజన్లలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడంలో జాప్యం చేయడంతో పాటు కార్పొరేటర్ల సమావేశం కొనసాగింది. కోరుకంటి చందర్, మేయర్ అనిల్ కుమార్ అసమ్మతి కార్పొరేటర్లు, ఇతర పార్టీల నుంచి వచ్చిన కొందరు మేయర్ పై అవిశ్వాసం పెట్టేందుకు సమావేశం ఏర్పాటు చేశారా లేదా అభివృద్ధి పనుల జాప్యంపైనా అని తెలియాల్సి ఉంది. ఈనేపథ్యంలో రామగుండం కార్పొరేటర్లు నిర్వహించుకున్న సమావేశం మేయర్ పై అసంతృప్తి... అవిశ్వాసం దిశగా అడుగులు వేస్తు జరుగుతున్న రహస్య సమావేశాలు, ఫోరంగా ఎవరికి పలు విధాలుగా మండలి సమావేశం జరగడం, కార్పొరేషన్లో మేయర్ పై విమర్శలు గుప్పించటం చూస్తుంటే మేయర్ సీటుకు ముప్పువాటిల్లేందుకు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు

# గ్రూప్ - 4 పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

**నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్ జిల్లాలో జూలై, 1న నిర్విహించే గ్రూప్ - 4 పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గ్రూప్ -4 నిర్వహణ తీసుకోవాల్సిన జాగ్రత్తల పై జూమ్ మీటింగ్ నిర్వహించగా జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రూప్ 4 పరీక్షలు 16632 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని సదుపాయాలతో కూడిన 50 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష ను పకడ్బందీగా నిర్వహించేందుకు అనుభవజ్ఞులైన చీఫ్ సుపరింటెంట్ లు, లైజన్ ఆఫీసర్లు, రూట్ అధికారులను నియమించుకోవడం జరిగిందన్నారు. ఇన్విజిలేటర్లకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి నియమ నిబంధనల పై అవగాహన కల్పించడం జరిగింది. ఉదయం 10 గంటలకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 గంటల నుండి రెండవ పేపర్ పరీక్ష ప్రారంభమవుతుందని, దీనికొరకు ఉదయం పరీక్షకు అభ్యర్థులను ఉదయం 8.30 నుండి 9.45 వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. తర్వాత ఒక నిమిషం ఆలస్యం చేసిన పరీక్ష కేంద్రంలో అనుమతించటం జరగదన్నారు. మధ్యాహ్నం పరీక్షకు 1.30 నుండి 2.15 వరకు అనుమతించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని సూచించారు. ఎవరైనా అభ్యర్థులకు హాల్ టికెట్ పై ఫోటో కనిపించని పక్షంలో 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోల పై గెజిటెడ్ అధికారితో సంతకం చేయించుకొని తీసుకువెళ్లాలన్నారు. ప్రతి అభ్యర్థి తన హాల్ టికెట్ తో పాటు అదనంగా ఒక గుర్తింపు కార్డును విధి గా వెంట తీసుకువెళ్లాలని తెలిపారు. దివ్యంగులు పరీక్ష స్వయంగా రాయలేని వారి కోసం పరీక్ష కేంద్రంలోనే సహాయకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారు వారి వెంట మరొకరిని తీసుకురావాల్సిన అవసరం లేదన్నారు. గ్రూప్ 4 పరీక్షకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 08546-230201 కు ఫోన్ చేయాలని తెలియజేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. రూట్ ఆడిసర్లు సకాలంలో చేరుకొని పరీక్షలు సజావుగా నిర్వహించే విధంగా పూర్తి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించటం తో పాటు 144 సెక్షన్ అమలు, జిరాక్ష్ సెంటర్లు మూసి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలను చేరుకునే విధంగా ప్రత్యేక రూట్లలో బస్ లు నడిపేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అదనపు కలెక్టర్ మోతీలాల్ సైతం జూమ్ మీటింగ్ లో పాల్గొన్నారు.

# ఏలూరులో కిడ్నీ రాకెట్ దందా

## ఆలస్యంగా వెలుగులోకి

**ఏలూరు**

ఆర్థిక అవసరాలతో ఉన్న మహిళలను లక్ష్యంగా కిడ్నీ రాకెట్ దందా గుట్టుచప్పుడు కాకుండా కొనసాగిస్తున్నారు. ఈ ముఠా చేతిలో చిక్కుకొని ఓ మహిళ తన కిడ్నీ ఇచ్చింది. ఆమెకి ఇస్తామన్న డబ్బుల్లో మొత్తం ఇవ్వకుండా మోసం చేయడంతో ఆమె ఏలూరు వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించింది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.. దీంతో ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఏలూరు నగరంలో బావిశెట్టివారిపేట కు చెందిన బూసి అనురాధ కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తుంది. ఆమెకి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఆమె బాధ పడుతుంటే .. ఆ సమయంలో కే ప్రసాద్ అనే వ్యక్తి ఆమెకు పరిచయం అయ్యాడు.. అతనితో తన కుటుంబ బాధలు చెప్పుకుని తనకు అప్పు ఇప్పించమని చెప్పింది. అందుకు అతను నీ కిడ్నీ ఇస్తే బోలెడు డబ్బులు వస్తాయని ఆశపెట్టి నమ్మించాడు... ఏడు లక్షల రూపాయలకు ఉదయ్ కిరణ్ అనే వ్యక్తికి కిడ్నీ ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నారు. అనుకున్నట్లుగానే గత ఏడాది విజయవాడలోని ఓ ప్రైవేటు హాస్పిటల్లో కిడ్నీ మార్పు చేయించుకున్నారు. ఆ సమయంలో ఆమెకు ఇవ్వాల్సిన డబ్బుల్లో కేవలం ఐదు లక్షలు మాత్రమే ఇచ్చారని మిగిలిన డబ్బులు ఇవ్వకుండా తనకు ఇవ్వకుండా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం తన ఆరోగ్యం కూడా బాగాలేదని తెలిపింది. తనకు సంబంధించిన ఆధార్ కార్డు ప్రూఫ్ లను మార్చేశారని దానివల్ల తనకు రావలసిన పింఛన్ డబ్బులు గానీ ఇల్లు కట్టుకోవడానికి రావాల్సిన డబ్బులు గానీ ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశానని బాధితురాలు తెలిపారు. భాదితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు. చట్టరీత్యా కిడ్నీ మార్పిడి జరగకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు

# ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలు అందిచాలి

**అత్యధికంగా పంట రుణాలను ఇవ్వాలి**

**లబ్ది దారులకు జాప్యం లేకుండా రుణాలు అందివాలి**

**జాయింట్ కలెక్టర్ స్వర్ణలత**




**జయశంకర్ భూపాలపల్లి, జూన్ 30**

రుణ లక్ష్యసాధనకు సమన్వయం అవసరమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.స్వర్ణలత శుక్రవారం ప్రగతి భవన్ కార్యాలయంలో బ్యాంకర్ల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ కోఆర్డినేషన్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో ముందుకు పోవాలన్నారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఇ, హౌసింగ్ లోన్, ఎడ్యుకేషన్ లోన్ క్షుణ్ణముగా సమీక్షించారు మరియు బ్యాంకుల వారిగా వివిధ బ్యాంకు అధికారులతో వ్యవసాయ రుణాలను క్షుణ్ణముగా సమీక్షించారు ప్రభుత్వ పథకాలు అమలులో లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని అన్నారు. ఆయా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులతో తరుచూ సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలి అన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్దిదారులకు అవగాహనా పరిచే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో రైతు వేదికలు ఉన్నాయని ప్రతినెల సమావేశాలు చేపట్టి రుణ ప్రగతి పెంచేందుకు మండల స్థాయి అధికారులకు కృషి చేయాలి అన్నారు. అత్యధికంగా పంట రుణాలు ఇవ్వాలన్నారు గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదే విధంగా కోళ్ల ఫారాలు నెలకొల్పుకనెందుకు పుకునేందుకు సెరికల్చర్ చేపట్టేందుకు అధిక మొత్తంలో రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలి అన్నారు .పట్టణ ప్రాంతములో వీది వ్యాపారుల రుణాలు సకాలములో ఇవ్వాలన్నారు ఇదేవిధంగా రుణ లక్ష్యాలను పెంచుతూ ఇదే దిశగా రుణాలను పెంచుతూ అత్యధిక మంది నిరుపేదలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంక్ అధికారులు సహకరించాలన్నారు .విద్యారుణాలు కూడా అదే అధిక మొత్తంలో ఇవ్వాలని విద్యాభివృద్ధి కృషి చేయాలన్నారు రికవరీ శాతం పెంచినపుడే బ్యాంకు లో రుణాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తాయని అధికారులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. రుణాలు పొందే వారికి కూడా రుణాల వినియోగంలో లబ్ధిదారులకు అధికారులు వెన్నంటి ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఐ. ఎల్.డి.ఓ అలీ బాబా, నాబార్డ్ ఏ.జి.ఎం., రవి, డి.ఆర్.డి.ఏ., డి.పురుషోత్తం., జిల్లా అధికారులు, ఎల్.డి.ఎం. ఎ.తిరుపతి మరియు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులకు విద్యార్థుల హాస్టల్,కమ్యూనిటీ భవనం కేటాయింపుకు వినతి

**జగిత్యాల**



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులు,కుల సంఘ మండల ,గ్రామాల నాయకులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థుల కోసం హాస్టల్,సంఘ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గలో 60 వేలకు పైగా ఉన్న మున్నూరు కాపు కుటుంభాలున్నాయని ,సమావేశాల నిర్వహణ ,ఇతర కార్యక్రమాలకు సంఘ భవననిర్మాణం ,విద్యార్థుల కోసం హాస్టల్ వసతి అవశ్యకత ను వారు వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించి,మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్యేలు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,సుంకే రవిశంకర్,జడ్పీ చైర్మన్ దావా వసంత ల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా సీనియర్ సిటీజనన్స్,పెన్షనర్ల, అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, విద్యావంతుల వేదిక సాసల మల్లికార్జున్,మున్నూరు కాపు నియోజకవర్గ నాయకులు కోల శ్రీనివాస్,జంగిలి రాజి రెడ్డి,ఆకుల లక్ష్మీ నారాయణ,సమిండ్ల శ్రీనివాస్, వెంకట్,సత్యం,చిట్ల రమణ, కొల్లూరి వేణు,ఆంజయ్య,నీలి మల్లయ్య,రమేష ్,తిరుపతి, లైసెట్టి వెంకటి, కొక్కు గంగాధర్,తెలు రాజు,రమేశ్,పుప్పాల కిషోర్,గంగాధర్,గంగారాం, నియోజకవర్గ,మండల,గ్రామ సంఘాల ప్రజా ప్రతినిధులు, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సర్కారును సాగనంపుదాం

**పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని అంబేద్కర్ విగ్రహం ఎదుట అఖిలపక్ష ధర్నా**




**ఎమ్మిగనూరు**

రాష్ట్రంలో రాక్షస పాలన రాచరిక పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపుదామని టిడిపి నేతలు పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి, సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఇతర పార్టీలు, యస్.సి,యస్.టి,బి.సి,మైనార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ఆందోళన చేపట్టారు. స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం నుండి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు కళ్లకు గంతలు కట్టుకొని ర్యాలీ నిర్వహించారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు గౌ శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో... టిడిపి నేతలు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు,నాయకులు ఎరుకల మారెన్న, రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, కంపాడు చిన్న రంగన్న, యస్. హనుమంతు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ... “కదిరికోట ఆదెన్న” మాట్లాడుతూ... జగన్ సర్కారు తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.57,188 కోట్ల రూపాయల భారాన్ని మోపి విద్యుత్ వినియోగదారుల నడ్డి విరిచారని ఆవేదన చెందారు. స్మార్ట్ మీటర్లను మోటార్లకు బిగించి రైతులకు ఉరితాళ్లు గా మార్చారని మండిపడ్డారు. 73 ఏళ్ల చరిత్రలో... 20 మంది ముఖ్యమంత్రులు 7వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఒక్కరే తన హాయంలో 15 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదన్నారు. విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు షాక్ ఇచ్చిన జగన్ సర్కార్ ను సాగనంపడానికి రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో పసుపు జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. జగన్ పోవాలి! చంద్రన్న రావాలి! అని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. జగన్ పాలనను తరిమికొట్టేందుకు .. అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ప్రజలను చైతన్యం చేసేందుకు ఐక్య ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ హాస్టళ్లలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి వసతి కల్పించండి

**ఆదోని**



ప్రభుత్వ హాస్టళ్లలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి అడ్మిషన్ ఇచ్చి వసతి కల్పించాలని బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఆదోని పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్(బి.డి.ఎస్.ఎఫ్)ఆధ్వర్యంలో పరిపాలన అధికారి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ అదోని డివిజన్ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వ హాస్టళ్లలో సీట్ల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కళాశాల లేక పాఠశాలలో అడ్మిషన్ లభించిన ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో సీట్లు లభించకపోవడంతో విద్యార్థులకు తమ గ్రామాలకు వేనుదిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను పటిష్టం చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను గాలికి వదిలేశారని ఆరోపించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి పేద బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టళ్లలో వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బి.డి.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.డి.ఎస్.ఎఫ్ నాయకులు వెంకటేష్ ,రాజు,శివ,జ్ఞానేశ్,విజయ్,రవీంద్ర పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు మానాలి

**కాకినాడ**

జనసెనాని పవన్ కళ్యాణ్ పై ముఖ్యమంత్రి వ్యక్తి గత విమర్శలు మాని, రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సారించాలని జనసేన కాకినాడ టౌన్ ఇన్చార్జ్ ముత్తా శశిధర్ పేర్కొన్నారు. కాకినాడ సిద్దార్థ నగర్ జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, టౌన్ ప్రెసిడెంట్ సంగిశెట్టి అశోక్, 39వ డివిజన్ ఇన్ ఛార్జ్ ఆకుల శ్రీనివాస్ లు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముత్తా శశిధర్ మాట్లాడారు.దేశానికే దిక్సూచి అమ్మఒడి పథకం అంటూ బహిరంగ సభలో గొప్పలు చెప్పడం తప్ప క్షేత్రస్థాయిలో అర్హతలున్న విద్యార్దులకు అమ్మఒడి ఇవ్వడం లేదని ఆరోపించారు.300యూనిట్లు కరెంట్ బిల్లులు వచ్చాయంటూ పలుషాకులు చెబుతూ పిల్లలతో పాటు అమ్మలని మోసం చేస్తున్నారని, కాకినాడ జిల్లాలో 7456మంది విద్యార్దులకు అమ్మఒడి పథకం నుంచి తొలగించారని వారిపక్షన జనసేన పార్టీ అధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యార్థుల వద్ద నుంచి చెత్త సేకరణ పన్నును వసూల్ చేస్తున్నారని మండిపడ్డారు. 28,000మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం హర్షణీయమని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఆప్షన్ త్రీ ను ఎంచుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వమే నేరుగా ఇల్లులు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు..

# మొక్కలు నాటండి- పర్యావరణాన్ని రక్షించండి

**కమాన్ పూర్**

ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా సింగరేణి జిఎం ఆఫీసు పరిసరాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్ర వారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జీ ఎం ఆర్జి3 ఎన్. సుధాకరరావు జిఎం ఏపిఏ కె. వెంకటేశ్వర్లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ 'అభివృద్ధి పేరుతో పర్యావరణ విధ్వంసం జరుగుతుంది. దీనికి ప్రపంచం లోని 800 కోట్ల మందిమి బాధ్యులమే. గ్రామాలలో సైతం అందమైన భవనాలు కడుతున్నారు. కాని ఇంటి పరిసరాలలో చెట్లను పెంచడం లేదు. అందువలననే ఆరుద్ర కార్తెలో కురవాలిసిన వర్షాలు కురవలేదు. తొలి ఏకాదశికి చేపట్టాలసిన పొలంపనులు మొదలవలేదు. దీనికి పరిష్కారం ప్రతి ఒక్కరు మొక్కను నాటి సంరక్షించడం మాత్రమే. వేరే పనులద్వారా పర్యావరణాన్ని రక్షించలేము. కాబట్టే మనప్రభుత్వం, మన కంపెనీ భారీ ఎక్కువ మొక్కలను నాటి సంరక్షిస్తుంది. ఇది ఆదర్శంగా తీసుకుని మన ఇంటి పరిసరాలలో విరివిగా మొక్కలు నాటాలి. ' అని అన్నారు. అధికారులు, కార్మికనాయకులు, ఉద్యోగులతో కలసి మొక్కలునాటారు. టి బి జి కే ఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య, ఏరియా ఇంజినీర్లు పి. ఎలీషా, సీతా రామం, ఎస్ వో టు జీ ఎం ఏ పి ఏ డి. బైద్యా, ఫైనాన్స్ ఏ జీ ఎం పి. శ్రీనివాసులు, ఐ ఈ డి డీ జీ ఎం కే. చంద్ర శేఖర్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి కే. ఐలయ్య, డీ వై పీ ఎం లు ఎం. రవీందర్ రెడ్డి, కే.మారుతి, ఐ టీ డి ప్యుటి మేనేజర్ ఆర్. రాజేశ్వరి, విటిసి అధికారి అనం తుల శ్రీనివాస్ లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాల్వలు త్వరగా చేయండి



**బేతంచెర్ల**

పట్టణంలో శుక్రవారం జరిగిన కౌన్సిలర్స్ సమావేశం వాడి వేడిగా జరిగింది.చైర్మన్ చలం రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు హుసేన్ బి, ముబీనా,నంద్యాల కుమారి,తదితరులు తమ తమ వార్డుల్లో ఎన్ని సార్లు సమావేశం దృష్టి కి తీసుకొచ్చినా పరిస్థితి ఎక్కడ వేసిన పనులు అక్కడే ఉందన్నట్లుగా వారి సమస్యలను కౌన్సిల్ దృష్టి కి తీసుకొచ్చారు. వాటిలో ముఖ్యంగా 4,5,6 వార్డుల్లో మురుగు కాల్వలు తీయడం లేదని,రోడ్ల పరిస్థితి అద్వాన్నంగా ఉందని,10 రోజులకొసారి నీళు వస్తున్నాయని తెలపడంతో చైర్మన్ చలం రెడ్డి,కమిషనర్ రమేష్ బాబులు కలగజేసుకొని చాలా సమస్యలు సమసిపోయాయని,మిగిలిన సమస్యలు టెక్నికల్ అంశాలతో ముడి పడి ఉన్నందున ఆలస్యం అవుతుందని, త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కౌన్సిల్ సమావేశంలో అధికారులు శేఖర్, వెంకటేష్ నాయక్, శ్రీదేవి,సురేష్,రాజేష్ తదితరులు పాల్గొనగా కౌన్సిల్ సభ్యులు చింతా నాగిరెడ్డి, మధు కుమార్, నాగ వెంకటేశ్వర్లు, పోలూరు ఆది లక్ష్మీ, అంజి, రామ గోపాల్, ఎల్లయ్య,బి. సుశీలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సాగు సాయం ఇవ్వాలి

**పాలకొండ**

తెలంగాణ ప్రభుత్వం తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు 10 వేల రూపాయలు సాగు సాయం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యవర్గం డిమాండ్ చేసింది. ఖరీఫ్ సీజన్లో రైతులు వరి విత్తనాలు నాటుతున్న పనుల్లో ఉన్నారని వాతావరణం అనుకూలించటం శుభపరిణామని ఇదే సమయంలో రైతును ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఎంతైనా ఉందని సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు అన్నారు.వ్యవసాయం చేయడం రోజురోజుకీ కష్టమవుతుందని వ్యవసాయం పెట్టుబడి మరియు పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం రైతును వెంటాడుతుందని పంట పండే సమయంలో కొని నాధుడు లేక రైతు దళారుల పాలై తీవ్రంగా నష్టపోతున్నారని ఈ సమయంలో రైతులను ఆదుకోవడానికి ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంవత్సరానికి 13,500 రైతు భరోసా పేరుతో ఇస్తున్నాయని ఇది ఏ మాత్రం రైతుకు చాలటం లేదని పెరిగిన అప్పులు తీర్చుకోలేక ఆత్మహత్య చేసుకుంటున్నారని గుర్తు చేశారు.కావున క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రైతును ఆదుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేలు చొప్పున రైతుకు సాగు చేస్తున్న భూమి అంతటికి సాగు సాయం చేయడం రైతుకు తోడ్పాటు అందించడం శుభ పరిణామం అన్నారు. కావున తెలంగాణ ప్రభుత్వం వలె మన రాష్ట్రంలో కూడా సాగుసాయం ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేసి రైతుల్లో చైతన్యం తీసుకొస్తామని తద్వారా పాలక, ప్రతిపక్షాలపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తెలిపారు.కేరళ తరహా రైతు రుణ ఉపశమన చట్టాన్ని తీసుకురావాలని, వ్యవసాయానికి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలని మరియు రైతు,కౌలు రైతుల అన్ని రకాల పంట రుణాలను రెండు లక్షల వరకు ఏకకాలంలో మాఫీ చేయాలి,50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతు,కౌలు రైతుకు నెలకు 10,000 పెన్షన్ ఇవ్వాలని అన్నారు.

# అర్హులకు సంక్షేమ పధకాలు అందాలి

**నాయుడుపేట**

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారని ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు.జూలై చివరినాటికి ఏసమస్య లేని రాష్ట్రాన్ని చూడబోతున్నామని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.ఆఫీసులు చుట్టూ తిరిగాల్సిన అవసరం లేకుండా అధికారులు గ్రామాలకు వచ్చి ప్రజాసమస్యలను పరిష్కరిస్తారని ఎమ్మెల్యే తెలిపారు.సాంకేతిక కారణాలతో సంక్షేమ పధకాలు అందడంలేదని గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దృష్టికి వచ్చిన విషయాన్ని సీఎం జగన్ మోహన్ రెడ్డికి వివరించామని.. సమస్య పరిష్కారం కోసమే జగనన్నసురక్ష కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో కలికి మాధవరెడ్డి కట్ట రమణారెడ్డి ఒట్టూరు కిషోర్ యాదవ్ కటకం జయరామయ్య నాయకులు పాల్గొన్నారు

# అవనిగడ్డ నియోజకవర్గంలో వైసీపీకి బిగ్ షాక్..

**విజయవాడ జూన్ 30**

అవనిగడ్డ నియోజకవర్గ వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. పర్చూరి సుభాష్ చంద్రబోస్, ఆయన అనుచరులు టీడీపీలో చేరనున్నారు. సుభాష్ చంద్రబోస్‌తో పాటు అవనిగడ్డ, కోడూరు మండలాల నుంచి చేరికలు ఉండనున్నాయి. మంగళగిరిలోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో సుభాష్ చంద్రబోస్, మిగిలిన నేతలు పార్టీలో చేరనున్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని చూడలేక పార్టీని వీడుతున్నట్లు సుభాష్ చంద్రబోస్ ప్రకటించారు. చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం సాధ్యమని తెలుగుదేశంలో చేరున్నట్లు తెలిపారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ నేతృత్వంలో నేతలంతా మంగళగిరి బయలుదేరుతున్నారు.

# వృద్ధులను వేధిస్తే చట్టపర చర్యలు



సర్కిల్ ఇన్స్పెక్టర్ నటేష్ గౌడ్

**జగిత్యాల**

వయోవృద్ధులను వేదించేవారిపై పోలీసు శాఖ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నటేష్ గౌడ్ అన్నారు.శుక్రవారం జిల్లా సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ ప్రతినిధులు సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కలిశారు.టోన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వయోధికుల సమస్యలను సర్కిల్ ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటీజన్స్ ను వేధింపులకు,దాడులకు గురిచేసే వారి గురించి తమ దృష్టికి తీసుకు వస్తే వారిపై చర్యలు ఉంటాయన్నారు.సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, గౌరవ సలహాదారు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్,జిల్లా బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు పుల్లూరి సత్యనారాయణ,సతీష్ రాజ్, పడాల శ్రీనివాస్,సీనియర్ సిటీజన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఎండి. యాకూబ్,మానాల కిషన్,నాగుల కిషన్ గౌడ్,సింగం గంగాధర్,కృష్ణ,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడనుంచి అరుణాచలానికి ప్రత్యేక సర్వీసు

**గుడివాడ**

ప్రయాణికుల అవసరాల మేరకు ఏపీఎస్ఆర్టీసీ ఎప్పటికప్పుడు కొత్త నిర్ణయాలు తీసుకుంటూ ప్రయాణికుల మన్ననలు పొందుతోంది. అరుణాచలం దేవస్థానానికి పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఇందులో భాగంగా కృష్ణాజిల్లా గుడివాడ నుంచి ప్రతినెల 1వ తేదీన అరుణాచలం కు ప్రత్యేక సర్వీసు నడుపుతున్నట్లు గుడివాడ డిపో మేనేజర్ రాజేష్ తెలిపారు. అదే విధంగా విశాఖపట్నం అరకు, అలాగే విద్యార్థులకు బస్సు పాసు తదితర సౌకర్యాలు కూడా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# దాతల మనోభావాలు కాపాడండి

## దేవాలయ భూములను కాపాడండి

**రామచంద్రాపురం**

ఆధ్యాత్మిక దృక్పథంతో ఎన్నో ఏళ్ళక్రితం భక్తులు బూరివిరాళాలుగా స్వామివారికి ఇచ్చిన భూముల బదలాయింపు ఇస్తే అడ్డుకుంటామని విశ్వ హిందూ పరిషత్ ఆల్ ఇండియా లీగల్ సేల్ సభ్యులు గొల్లపూడి శ్యామ్ సుందర్ ముఖర్జీ, హైందవ సైన్యం రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు పెనుగొండ దుర్గాప్రసాద్. రామరాజు కాపు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం లో శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వర స్వామి వారి దేవస్థానం ముందు హిందూధర్మిక సంఘాలు, భక్తులు బయటయించారు. ధార్మిక సంఘాలు, భక్తులు చేపట్టిన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ఆలయంలో లోపలికి వెళ్ళకుండా తొలి ఏకాదశి రోజున భక్తులు మనోభావాలు దెబ్బతినేలా గుడి తాళాలు వేయడంపై భక్తులు ఆగ్రహించారు తాళాలుతీయాలని,స్వామివారి భూ బదలాయింపుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

రామచంద్రపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీబాలాత్రిపుర సుందరీ సమేత అగస్త్యేశ్వరస్వామి వారికి శీలంవారి సావరంనుండి వెల్ల వెళ్ళే దారిలో విలువైన ఎకరా 81సెంట్ల భూమి సర్వే నెంబర్ 119-1లో ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం సుమారు రూ. 2 కోట్లు విలువైన భూమిని మార్పిడి పద్ధతిలో చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిసి, ఆ భూమికి బదులుగా గ్రామీణ ప్రాంతమైన యండగండిలోని విలువ లేని 3 ఎకరాలు భూమిని ఇచ్చే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు. ఇది ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. సదరు భూమార్పిడి ప్రక్రియను నిలుపుదల చేసి దాతల ఆశయాలు మనోభావాలు కాపాడాలని ధార్మిక సంఘాలు భక్తులు డిమాండ్ చేసారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఏ ఈ కార్యాలయం ముందు ధర్నా

**బద్వేలు**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణల వల్ల విద్యుత్ చార్జీలు అమాంతంగా పెరిగాయని సర్దుబాటు చార్జీల పేరుతో కరెంట్ బిల్లు మూడింతలు వస్తుందని తక్షణమేవాటి రద్దు చేయాలని కోరుతూ, రైతులకు ఉరిగా మారే స్మార్ట్ మీటర్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన ఆందోళనలో భాగంగా బద్వేల్ పట్టణంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్ మాట్లాడుతూ...ఇప్పటికే అనేక రకాల వస్తువులు కొనలేక పేదలకు భారంగా మారుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి అప్పు తెచ్చుకోవడానికి మోడీ ప్రభుత్వం పెట్టిన షరతులకు లోబడి రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యుత్ చార్జీలను అమాంతంగా పెంచడం దారుణమని సబ్ చార్జీల పేరుతో, ఎతీనీనీట నీట చార్జీల పేరుతో విద్యుత్ బిల్లులు వసూలు చేయడం కారణంగా 18 శాతం విద్యుత్ వినియోగిస్తే 82 శాతం బిల్లులు వస్తున్నాయని ఉచిత విద్యుత్తు హామీని జగనన్న ప్రభుత్వం గాల్లోకి వదిలేసిందని తండ్రి ఉచిత విద్యుత్ ఇస్తే కొడుకు అప్పుల కోసం సాగిలపడి పేదలపై భారాలు వేయటం ఏమిటని ఆయన ప్రశ్నించారు రాజ్యాంగం లోని ఆదేశిక సూత్రాల ప్రకారం ప్రజలకు మౌలిక సౌకర్యాలైన విద్యుత్తు అందించాలని ఉన్నప్పటికీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అందించకపోగా తాను తీసుకొచ్చిన ఆర్డినెన్స్ అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కాక ఆత్మహత్యలకు పాల్పడుతున్న తరుణంలో రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే వారి మెడలకు ఉరితాడు వేయడం తప్ప మరొకటి కాదన్నారు. కేంద్ర రాష్ట్ర పరిపాలనలో సామాన్య మధ్యతరగతి ప్రజానికం జీవించే పరిస్థితి లేదని నిత్యవసర వస్తువుల సరుకులు ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు చివరి ఆఖరుకు కూరగాయలు ధరలు కూడా అమాంతంగా పెరిగాయని కేజీ టమోటా 200 రూపాయలు పలుకుతుంటే పేదవాడు ఏ విధంగా కొనుగోలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. విద్యుత్ సంస్థలు ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన పరిస్థితుల్లో ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పి వారి వద్ద నుండి విద్యుత్తును కొనుగోలు చేయడం దారుణం అన్నారు తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాలకులు సర్ చార్జీల పేరుతో బాదుతున్న విద్యుత్తు భారాన్ని తగ్గించి నాణ్యమైన ఉచిత విద్యుతత్తు అందించాలని ఆయన డిమాండ్ చేశారు

# స్కూల్‌లో ఊహించని ప్రమాదం


**హైదరాబాద్ జూన్ 30**

హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం దారుణ సంఘటన జరిగింది. బంజారాహిల్స్‌లో ఉన్న మెరీడియన్ స్కూల్‌లో ఊహించని ప్రమాదం చోటు చేసుకుంది. స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థికి విద్యుత్ షాక్ తగిలింది. ప్రహారీకి ఉన్న విద్యుత్ ఫెన్సింగ్ తగలడంతో ప్రమాదం జరిగింది. దీంతో తీవ్ర గాయాలైన విద్యార్థిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న విద్యార్థులు హుటాహుటిన స్కూల్‌కు చేరుకున్నారు. స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పేరెంట్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

యాజమాన్యంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం లంచ్ టైమ్‌లో ఆడుకుంటుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గాయపడిన విద్యార్థి హసన్ పాఠశాలలో 11వ తరగతి చదువుతున్నాడు. హసన్ తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై ఫిర్యాదు చేశారు. తగతి చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. బంజారాహిల్స్ లో ఉన్న మెరీడియన్ స్కూల్‌లో హస్సన్ అనే విద్యార్థి పదకొండో క్లాసు చదువుతున్నాడు. మధ్యాహ్నం ఆడుకుంటుండగా, పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆనుకుని ఉన్న ఓ ఇనుప కడ్డీకి తగిలాడు. ఆ ఇనుప రాడ్ కు కరెంటు ప్రవాహం ఉండడంతో ఈ ప్రమాదంలో విద్యార్థికి బాగా కాలిన గాయాలు అయినట్లుగా తెలుస్తోంది. వెంటనే స్పందించిన స్కూలు యాజమాన్యం విద్యార్థిని ఆస్పత్రిలో చేర్పించారు. బాలుడికి 45 నుంచి 50 శాతం వరకు గాయాలు అయ్యాయని డాక్టర్లు తెలిపారు. ఇప్పటికే రెండు సర్జరీలు చేశామని చెప్పారు. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.ఇదిలా ఉంటే ట్రాన్స్‌ఫార్మర్‌కు సమీపంలో ఐరన్ రాడ్స్ ఉండడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. పూర్తి విచారణ జరిగితే తప్ప ప్రమాదానికి గల కారణాలు ఏంటో తెలిసే అవకాశం లేదు.

# ఆకాశానికి అంటుతున్న కూరగాయల ధరలు

**శ్రీకాకుళం**



అందుబాటులో లేనివిధంగా రేట్లు సామాన్య, మధ్యతరగతి వర్గాలకు మండిపోతున్నాయి. ఏది కొనాలన్నా కిలో రూ.50 నుంచి రూ. 100 తుండటంతో జనం పడుతున్నారు. కొనలేక పప్పులతో సరిపెట్టుకోవాల్సి వస్తోందని వినియోగదారులు వాపోతున్నారు.

రూ.100కి చేరువలో కిలో టమాటా వుంది. కూరగాయల ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, దేశవ్యాప్తంగా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. ఏ కూరైనా కనీసం కిలో అరవై రూపా యలు పలుకుతోంది. చవకగా దొరికే దొండకాయలు కూడా అరవై రూపాయలకు చేరడం గమనార్హం. ఇక టమాటా అయితే ఎనభై రూపాయలకు చేరిపోయింది. ఒకట్రెండు రోజుల్లోనే అది వంద రూపాయల బెంచ్ మార్క్?న అందు కుంటుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. కేవలం బంగాళాదుంప, ఉల్లిపాయలు మాత్రమే ఇరవై నుంచి ముప్పయ్ రూపాయలకు దొరుకుతున్నాయి. బెండకాయ, క్యాబేజీ, కాకరకాయ, చిక్కుడు కాయ ఇలా ఏ కూర కొందామన్నా జేబులకు చిల్లులు పడుతుంటంతో పావు కిలో చొప్పున కొనుగోలు చేసి తీసుకువెళ్తున్నారు .

ముఖ్యంగా టమాటా లేనిదే కూరలు వండుకోలేని వారికి, వాటి ధరలు మింగుడు పడటం లేదు. రుతు పవ నాలు ఆలస్యంగా ప్రవేశించడం, వర్షాలు లేకపోవడమే, కూరగాయల ధరలు పెరగడానికి కారణమని వ్యాపారులు చెబుతున్నారు

# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎమ్మెల్యే చేయూత



**గద్వాల్**

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల నియోజకవర్గంలో వివిధ గ్రామీణ ప్రాంతాల నుండి గద్వాలకు చదువుకోవడానికి వస్తున్న విద్యార్థులు, వికలాంగులకు సంబంధించిన బస్సు పాస్ కు కావలసిన నగదును ఆర్టీసీ అధికారులకు అందచేసారు. విద్యార్దులకు, వికలాంగులకు ప్రభుత్వం ఉచితంగా బస్సు పాస్ జారీ చేస్తున్న విషయం తెలిసింది. ఈ బస్సు పాస్ లను జారీ చేసినందుకు ఆర్టీసీ ప్రతి విద్యార్థికి సర్వీస్ ఛార్జింగ్ రూపంలో పనులు చేస్తోంది. వాటిని కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్న విద్యార్థులు నిరుపేద, మధ్యతరగతి సంబంధించిన కుటుంబానికి పెనుబారంగా మారుతున్నాయి. ఈ మొత్తంను విద్యార్థుల తరపున ఆర్టీసీ కి ఎమ్మెల్యే స్వయంగా గా ఆర్టీసీ డిపో మేనేజర్ కు చెక్కును అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపి రాజారెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్, గద్వాల టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, డిపో మేనేజర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడ్డంకులోచ్చిన కాంగ్రెస్ జనగర్జన జరిగితీరుతుంది

**ఖమ్మం**

ఖమ్మంలో తెలంగాణ జనగర్జన సభకు సంబంధించి సమీక్షించేందుకు ఇక్కడకు వచ్చామని టీపీసీసీచీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు అయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ మాట్లాడుతూ సభా ఏర్పాట్లకు సంబంధించి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సూచనలు, సలహాలు తీసుకుంటాం. జూలై 2న ఖమ్మంలో జరిగే సభకు రాహుల్ గాంధీ హాజరవుతారు. ఖమ్మం వేదికగా కాంగ్రెస్ ఎన్నికల శంఖారవాన్ని పూరిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డుగోడలు పెట్టినా కాంగ్రెస్ కార్యకర్తలు పడగొట్టి తొక్కుకుంటూ సభకు హాజరవుతారు. తెలంగాణ జన గర్జన సభకు ఖమ్మం జిల్లా ప్రజల నుంచి వచ్చే స్పందన మీరే చూస్తారని అయన అన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి

**తిరుమల**



శుక్రవారం ఉదయం ప్రాతః కాల సమయంలో గౌ.రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ, సినిమాటోగ్రఫీ మరియు వెనుక బడిన తరగతుల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ తిరుమల శ్రీవారిని అభిషేక సేవ లో సేవించి దర్శించుకున్నారు. స్వామి వారి దర్శన అనంతరం ఆలయ వెలుపల మీడియా తో మంత్రి మాట్లాడుతూ ముందుగా ఓం నమో వెంకటేశాయ వెంకటాద్రి సమస్తానం బ్రహ్మాణ్డె నాస్తి కించనః వెంకటేశ సమోదేవో నభూతో నభవిష్యతి అని స్వామి వారిని స్మరిస్తూ ఈ రోజు పెరుమాళ్ని స్వామివారిని దర్శించుకున్నానని తాను వేడుకున్నది కోరుకున్నది ఏమంటే అంటూ ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వం పాలనలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు సుస్థిర పాలన అందిస్తున్నారని అన్నారు. ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతున్న జగన్మోహన్ రెడ్డి పాలనపై కొంత మంది దురుద్దేశంతో బురద చల్లుతున్నారని, కానీ ముఖ్యమంత్రి సత్సంకల్పంతో స్వామి ఆశీస్సులతో పాలకుడైనటువంటి జగన్ మోహన్ రెడ్డి గారిని మరింతగా అనుగ్రహించమని, వారి మంచి ఆలోచనలు సిద్ధించాలని, అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద సంపూర్ణ అనుగ్రహాన్ని ప్రసాదించమని స్వామి వారిని వేడుకున్నానని తెలిపారు. అనంతరం మంత్రి తిరుమల నుండి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని తిరుగు ప్రయాణమయ్యారు. మంత్రికి విమానాశ్రయం నందు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, వెనుక బడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార ఇంఛార్జి అధికారి భాస్కర్ రెడ్డి సాదర వీడ్కోలు పలికారు.

# మరపురాని సాంస్కృతిక యోధుడు సాయిచంద్



**మెట్ పల్లి**

తెలంగాణ మాలిదశ ఉద్యమంలో తన పాట మాట ద్వారా జనాన్ని చైతన్య పరిచిన సాంస్కృతిక యోధుడు సాయిచంద్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.. శుక్రవారం మెట్ పల్లి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో సాయిచంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి కన్నీటి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూసాయి చంద్ తమకు దగ్గరి మిత్రుడని,ఎలక్షన్ లో మన నియోజకవర్గంలో కూడా వచ్చారని తెలుపుతూ అతని మరణ వార్త నన్ను తీవ్రగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో సాయిచంద్ సేవలను ఎమ్మెల్యే కొనియాడారు..స్వరాష్ట్రం కోసం తన స్వరాన్ని అంకితం ఇచ్చాడన్నారు. సాయి చిన్నతనంలోనే కన్ను మేయడం బాధాకరమని సాయిచంద్ భౌతికంగా మన కు దూరమైన తన పాట రూపంలో తెలంగాణ గడ్డపై సజీవంగా ఉంటాడని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణలో బీజేపీలో ఆధిపత్య పోరు...

**హైదరాబాద్ జూన్ 30**



తెలంగాణలో బీజేపీలో ఆధిపత్య పోరు నడుస్తున్న వేళ.. కమలానికి బిగ్ షాక్ తగలనుందా..? సిట్టింగ్ ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారా..? పార్టీ కోసం అహర్నిశలు శ్రమించినా గుర్తింపు లేదని ఆవేదన చెందుతున్నారా..? కొంత కాలంగా బీజేపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన ఇక భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడానికి సిద్ధపడ్డారా..? అంటే తాజా పరిణామాలను.. ఆ ఎమ్మెల్యే చేసిన ప్రకటన బట్టి చూస్తే ఇది అక్షరాలా నిజమయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అసలే బీజేపీ గందరగోళ పరిస్థితులు, దీనికి తోడు, రాష్ట్ర అధ్యక్షుడి మార్పు, తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కీలక నేతలకు పదవులు కట్టబెడుతున్నారన్న పరిస్థితుల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్నట్టుండి బాంబ్ పేల్చారు. దీంతో బీజేపీలో అసలేం జరుగుతోంది..? పార్టీ బలోపేతం అవుతోందా లేకుంటే ఇంకేమైనా జరుగుతోందా..? అని క్యాడర్ అయోమయంలో పడింది. ఇంతకీ ఎవరా ఎమ్మెల్యే.. ఎందుకింత రచ్చ..? పార్టీ నుంచి ఆయన ఏం ఆశిస్తున్నారు..? అనే విషయానికి వస్తే ..కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ బీజేపీలో ఒక్కసారిగా పెనుమార్పులు వచ్చేశాయ్.. అప్పటి వరకూ అదిగో.. ఇదిగో కేసీఆర్‌ను గద్దె దించేస్తున్నాం.. అని టైమ్ చెప్పి మరీ హడావుడి చేసిన కమలనాథులు ఒక్కసారిగా డీలా పడిపోయారు. ఈ క్రమంలోనే ప్రస్తుత బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మధ్య వర్గ విబేధాలు తలెత్తాయ్. దీంతో రెండు వర్గాలు చీలిపోయిన నేతలు రహస్య సమావేశాలు ఏర్పాటు చేయడం.. ఇదే సమయంలో ఈటల లేదా డీకే అరుణకు అధ్యక్ష పదవి ఇస్తారని వార్తలు రావడంతో ఒక్కసారిగా బీజేపీ నేతలు భగ్గుమన్నారు. అంతేకాదు.. బండికి కేంద్రంలో కీలక పదవి ఇస్తారని కూడా టాక్ నడిచింది. నాటి నుంచి నేటి వరకూ బండి పదవి, అధ్యక్షుడి మార్పుపై రోజుకో వార్త వస్తూనే ఉంది. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే సీనియర్ నేత, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ట్విట్టర్ వేదికగా పోస్టు చేసిన వీడియోపై రచ్చ రచ్చ జరుగుతోంది. ఈ వ్యవహారం సద్దుమణగక ముందే.. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందనరావు తీవ్ర అసంతృప్తిని వెళ్లగక్కారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతోన్నవారికి బీజేపీలో గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు.. కొంతకాలంగా పార్టీ కార్యాలయానికి దూరంగా.. సొంత నియోజకవర్గం దుబ్బాకలోనే ఉన్న ఆయన సడన్‌గా ఇలా కామెంట్స్ చేయడంతో ఏదో తేడా కొడుతోందని అందరూ అనుకుంటున్నారు.

## గ్రూపురాజకీయాలకు చేస్తున్న వారికే హైకమాండ్ అండదండలు

'బీఆర్ఎస్ ప్రభుత్వంపై (పోరాడుతున్న నాకు పార్టీ నుంచి ఎలాంటి సహకారం లేదు. గ్రూపురాజకీయాలకు చేస్తున్న వారికే హైకమాండ్ అండదండలు ఉన్నాయి. బీజేపీ ఫ్లోర్ లీడర్ పదవి అడిగినా ఇంతవరకూ నాకు ఇవ్వలేదు. ఎమ్మెల్యే రాజాసింగ్ సస్పెన్షన్ తర్వాత ఫ్లోర్ లీడర్ పదవి ఖాళీగానే ఉంది. జాతీయ అధికార ప్రతినిధి లేదా జాతీయ కార్యవర్గ సభ్యుడిగా అవకాశం వస్తుందని కనీసం రాష్ట్ర పార్టీలో అయినా తగిన ప్రాధాన్యత ఇస్తారని నేను భావిస్తున్నాను' అని తన ముఖ్య అనుచరులు, కార్యకర్తలతో చెప్పుకుని రఘునందన రావు తీవ్ర ఆవేదనకు లోనయ్యారని విశ్వసనీయ వర్గాల సమాచారం. అంతేకాదు.. ఇటీవల హైదరాబాద్ వచ్చిన జేపీ నడ్డాతో కూడా ఎమ్మెల్యే తన అసంతృప్తిని తెలియజేశారట. అయితే ఇంత జరిగిన తర్వాత అయినా తన రియాల్టీని గుర్తించి పార్టీ పెద్దలు పదవి ఇస్తే బాగుంటుందని భావిస్తున్నారట. అయితే.. బీజేపీ అగ్రనేతల నుంచి తనకు ఎలాంటి పదవిగానీ గుర్తింపు లేకుంటే మాత్రం కీలక నిర్ణయమే తీసుకునే అవకాశం ఉందని రఘు అనుచరులు చెప్పుకుంటున్నారు. మరోవైపు.. పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించకుంటే తెలంగాణలో బీజేపీ పని ఖతమే అని ఎమ్మెల్యే అభిమానులు, ముఖ్య కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. దీనితో 'కమలంలో కల్లోల్లం' రోజురోజుకూ పెరుగుతూనే ఉందే తప్ప ఈ గందరగోళ పరిస్థితులకు మాత్రం ఫుల్ స్టాప్ పడే పరిస్థితులు మాత్రం కనిపించట్లేదు. ఇప్పటి వరకూ ఇతర పార్టీల నుంచి నేతలు అసంతృప్తి వెళ్లగక్కగా.. ఇప్పుడు ఏకంగా సొంత పార్టీ, అది కూడా సిట్టింగ్ ఎమ్మెల్యే ఇలా ఆవేదన వెలిబుచ్చారంటే పార్టీలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. రఘునందన్ డిమాండ్ మేరకు అధిష్టానం స్పందిస్తే సరే లేకుంటే బీజేపీకి గుడ్ బై చెప్పేసినా ఆశ్చర్య పోనక్కర్లేదేమో మరి..!.!

# వైసీపీ అధినేతకు బైరెడ్డి అల్టిమేటం జారీ చేశారా..?

**అమరావతి జూన్ 30**

వైపీ సీఎం వైఎస్ జగన్ రెడ్డికి యువనేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి రూపంలో పెద్ద చిక్కు వచ్చి పడిందా..? వైసీపీ అధినేతకు అల్టిమేటం జారీ చేశారా..? మూడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ నియోజకవర్గం.. ఈ నాలుగింటిలో ఎక్కడో ఒకచోట పోటీకి దింపుతున్నట్లు ప్రకటిస్తే సరే లేకుంటే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తేల్చిచెప్పేశారా..? ఇన్నిరోజులు పార్టీకి సేవలు చేసిన తగిన గుర్తింపు, ఇచ్చిన పదవితో సంతృప్తిగా లేరు.. రానున్న ఎన్నికల్లో అసెంబ్లీ లేదా పార్లమెంట్‌లో అడుగుపెట్టాలని డిసైడ్ అయ్యారా..? అంటే విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఇవన్నీ అక్షరాలా నిజమే అని తెలుస్తోంది. ఇంతకీ బైరెడ్డి ఇంత కీలక నిర్ణయం ఎందుకు తీసుకున్నారు..? యువనేత కోరుతున్న ఆ నియోజకవర్గాలేంటి..? ఒకవేళ ఆ నాలుగింటిలో ఏదో ఒక సీటు ఇచ్చినా అక్కడున్న సిట్టింగ్‌ల పరిస్థితేంటి..? అసలు వైసీపీలో ఏం జరుగుతోంది..?



బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి.. యూత్‌లో ఈయనకున్న క్రేజే వేరు.. తెలుగు రాష్ట్రాల్లో ఈ యువనేతకు భారీగా అభిమానులున్నారు.. ఈయన సభ పెట్టినా, ఇంటి నుంచి బయటికొచ్చినా వందలాది మంది అభిమానులు, అనుచరులు వచ్చేస్తుంటారు. యూత్‌లో ఇంత క్రేజ్ ఉందిగనుకే దాన్ని క్యాష్ చేసుకోవడానికే అప్పట్లో బైరెడ్డిని వైసీపీలోకి ఆహ్వానించి కండువా కప్పారు జగన్. మొదట అనుకున్నంత ప్రియారిటీ లేకున్నప్పటికీ ఆ తర్వాత ఏదో కాస్తో కూస్తో ప్రాధాన్యత ఉన్న శ్యాప్ బాధ్యతలను జగన్ కట్టబెట్టారు కానీ.. రోజుకో వివాదం తప్పితే ఇంతవరకూ క్రీడలను ఉద్ధరించిన దాఖలాల్లేవ్. దీంతో బైరెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారట. తన సేవలను నియోజకవర్గం, జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వినియోగించుకుంటూ.. కనీసం చట్టసభలకు కూడా పంపరా..? ఇదేం న్యాయం అని అధిష్టానాన్ని బైరెడ్డి నీలదీశారట. అందుకే రానున్న ఎన్నికల్లో కర్నూలు సిటీ, పాణ్యం, శ్రీశైలం ఈ మూడింటిలో ఏదో ఒకచోట టికెట్ ఇవ్వాలని.. కుదరని పక్షంలో నంద్యాల ఎంపీ సీటు అయినా సరే ఇవ్వాలని.. ఇవేవీ ఇవ్వని పక్షంలో కీలక నిర్ణయమే తీసుకోవాల్సి వస్తుందని డైరెక్టుగా జగన్‌కు అల్టిమేటం జారీచేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

అయితే ఎమ్మెల్యే లేకపోతే ఎంపీగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి చట్టసభల్లోకి అడుగుపెట్టాలని ఈసారి గట్టిగానే బైరెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నది వ్యక్తమవుతుంది

# వ్యక్తిగత దూషణలతో రాజకీయంగా ఎదుగలేవు

**జగిత్యాల**

రాజకీయాల్లోకి కొత్తగా అడుగు పెట్టిన బీజేపీ నాయకురాలు శ్రావణి దశాబ్దాల జగిత్యాల రాజకీయ వాతావరణాన్ని వ్యక్తిగత దూషణలతో మార్చేందుకు ప్రయత్నిస్తోందని ఈ పద్ధతి మార్చుకోవాలని జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ హితబోధ చేశారు. శుక్రవారం నాడు జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇటివలే ఎమ్మెల్యే సంజయ్ పై బీజేపీ నాయకురాలు భోగ శ్రావణి చేసిన ఆరోపణలపై బీఆర్ ఎస్ నాయకులు కౌంటర్ ఎటాక్ చేశారు. ఈ సందర్భంగా డా.చంద్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ జగిత్యాల రాజకీయ పరిసరాలు గత ముప్పది ఏండ్లకు పైగా గౌరవప్రదముగా ఉన్నాయన్నారు. కానీ ఇటీవలి కాలంలో బీజేపీ నాయకుల మూలంగా ప్రజలకు జరగాల్సిన మేలుకంటే వ్యక్తిగత ఆరోపణలతో రాజకీయ వాతావరణం కలుషితమవు తోందన్నారు. ఇందులోనూ బీజేపీ నాయకురాలు భోగ శ్రావణి కేవలం ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ నే టార్గెట్ చేస్తూ వ్యక్తిగత విమర్శలకు దిగుతోందన్నారు. ఇది సరియైన పద్ధతి కాదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, రాజేశం గౌడ్, రమణ వంటి సీనియర్ నాయకులు ఏనాడు వ్యక్తిగత దూషణలు దిగలేదని ఇప్పుడు ఇదో అలవాటుగా మారిందని చంద్రశేఖర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో అధికార పార్టీ తప్పిదాలను నిర్మాణాత్మక రీతిలో విమర్శలు చేయాలని అవి కూడా సద్విమర్శలుగా ఉండాలన్నారు. నిజామాబాద్ ఎంపీ అర్వింద్ తెచ్చిన దరిద్రపు వ్యక్తిగత దూషణల అలవాటు ఇప్పుడు శ్రావణి అమలు చేస్తోందని ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని డా. చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. పులకేసి అంటూ ఆరోపిస్తున్న శ్రావణి కి మెమో నికు నేము పెట్టి ప్రజల్లోకి తీసుకెళ్లొచ్చని కానీ మేమా రూట్లో పోదలుచుకోలేదని డా.చంద్రశేఖర్ గౌడ్ చెప్పారు. మా పార్టీ బిసిలకు అన్యాయం చేసిందని మాట్లాడుతున్న భోగ శ్రావణి కి రాజకీయ భిక్ష పెట్టింది బీఆర్ఎస్ అని మరిచిపోరాదన్నారు. వాస్తవానికి బీజేపీ పార్టీ బిసి లకు చేసిమెదేమిటో చెప్పాలని చంద్రశేఖర్ గౌడ్ ప్రశ్నించారు. దేశ ప్రధాని మోడీ బిసి అయి కూడా బిసి కుల గణన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి వర్గంలో బిసి మంత్రిత్ర శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. శ్రావణికి బీసీలపై ప్రేమ ఉంటే కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని బిసిల సమస్యలపై నిలదీయాలని డా. చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, చేపడుతున్న సంక్షేమ పతకాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వమే పేర్లు మార్చి అమలుచేస్తోందన్నారు. ఇంతకీ బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పతకాలను ఎందుకు అమలుచేయడం లేదని ప్రశ్నించారు. రాజకీయాల్లో ఇప్పుడే అడుగుపెట్టిన బోగ శ్రావణి స్థానిక రాజకీయాన్ని వ్యక్తిగత దూషణలతో కలుషితం చేయడం మానుకోవాలని డా. చంద్రశేఖర్ గౌడ్ హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ ఎస్ నాయకులు బాల ముకుందం, బీఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్ష, కార్యదర్శులు కచ్చు లత, శ్రీమంజరి, అర్బన్ మండల సర్పంచుల ఫోరమ్ అద్యక్షులు గంగాధర్, గుల్లపేట, జాభితాపూర్, వంజరిపల్లి, గొల్లపల్లి సర్పంచులు తిరుపతి, సతీష్, గంగారాం, ప్రకాష్ తోపాటు పోరుండ్ల ఎంపిటిసి తిరుపతి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై శ్రావణి చేసిన ఆరోపణలను ఖండించారు.

# ‘చంద్రముఖి 2’.. వినాయక చవితికి వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్




స్టార్ కొరియోగ్రాఫర్, డైరెక్టర్, యాక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ ‘చంద్రముఖి 2’. బా?లీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. భారీ బడ్జెట్ చిత్రాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను అందిస్తూ తమదైన గుర్తింపు సంపాదించుకున్న అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సీనియర్ డైరెక్టర్ పి.వాసు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. 18 ఏళ్లకు ముందు పి.వాసు దర్శకత్వంలో వచ్చిన ‘చంద్రముఖి’ సినిమా ఎంత పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. హారర్ జోనర్‌లో సరికొత్త సెన్సేషన్‌ను క్రియేట్ చేసిన చంద్రముఖి చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు ‘చంద్రముఖి 2’ సినిమాను రూపొందిస్తున్నారు.

డైరెక్టర్ పి.వాసు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 65వ సినిమా ఇది. అన్‌కాంప్రమైజ్డ్‌గా భారీ బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ నిర్మిస్తోన్న ‘చంద్రముఖి 2’ చిత్రాన్ని వినాయక చవితి సందర్భంగా విడుదల చేస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఎం.ఎం.కీరవాణి సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ మూవీకి ఆర్.డి.రాజశేఖర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జాతీయ అవార్డ్ గ్రహీత తోట తరణి ప్రొడక్షన్ డిజైనర్, ఆంథోని ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఈ సందర్భంగా లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ మాట్లాడుతూ “ఇండియన్ మూవీ హిస్టరీలో ‘చంద్రముఖి’కి ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. దానికి సీక్వెల్‌గా ‘చంద్రముఖి 2’ను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాం. ప్రేక్షకుల అంచనాలను మించేలానే మూవీ ఉంటుంది. వినాయక చవితి సందర్భంగా ‘చంద్రముఖి 2’ సినిమాను రిలీజ్ చేస్తున్నాం” అన్నారు.

నటీనటులు:
రాఘవ లారెన్స్, కంగనా రనౌత్, వడివేలు, లక్ష్మీ మీనన్, మహిమా నంబియార్, రాధికా శరత్ కుమార్, విఘ్నేష్, రవిమారియ, శృష్టి డాంగే, శుభిక్ష, వై.జి.మహేంద్రన్ రావు రమేష్, సాయి అయ్యప్పన్, సురేష్ మీనన్, శత్రు, టి.ఎం.కార్తీక్

# కొణిదెల వారి అమ్మాయి పేరు క్లీంకార







గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , ఉపాసన కొణిదెల దంపతులు పది రోజుల క్రితం తల్లిదండ్రులు అయ్యారు. ఈ సంగతి అందరికీ తెలుసు. మెగాస్టార్ ఇంట మహాలక్ష్మి అడుగు పెట్టిందని అభిమానులు సంబరాలు చేసుకున్నారు. కొణిదెల, కామినేని కుటుంబాలు చిన్నారి రాకతో సంతోషంలో మునిగాయి. లేటెస్ట్ అప్డేట్ ఏమిటంటే... ఈ రోజు ఆ అమ్మాయికి పేరు పెట్టారు. మెగా మనవరాలికి క్లీంకార కొణిదెల అని పేరు పెట్టినట్లు చిరంజీవి ట్వీట్ చేశారు. లలిత సహస్ర నామం నుంచి పేరు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. “క్లీంకార పేరు ప్రకృతి స్వరూపాన్ని సూచిస్తుంది. అమ్మవారి ‘శక్తి’ని నిక్షిప్తం చేస్తుంది. ఆ పేరులో శక్తివంతమైన వైబ్రేషన్ ఉంది. మా చిన్నారి పెరిగి పెద్ద అయ్యే కొలదీ ఆ లక్షణాలను పుణికి పుచ్చుకుంటుందని, తనలో నిక్షిప్తం చేసుకుంటుందని నమ్ముతున్నాను” అని చిరంజీవి పేర్కొన్నారు. ఇంగ్లీష్ పరంగా చూస్తే... ఐశ్రీతిని ఐజీతీజీ అని చిరంజీవి పదాల మధ్య గాప్ ఇచ్చారు. దాంతో క్లిన్, కార అని కొందరు పలుకుతున్నారు. రామ్ చరణ్, ఉపాసన దంపతుల బిడ్డకు ‘మెగా ప్రిన్సెస్’ అని ఆల్రెడీ అభిమానులు ముద్దుగా పిలవడం మొదలుపెట్టారు. ఈ రోజు మెగా ప్రిన్సెస్ కోసం ఓ ఫంక్షన్ చేశారు. మనవరాలిని మెగాస్టార్ చిరంజీవి ఉయ్యాలలో వేస్తున్నారు. ఈ సందర్భంగా ఉపాసన తల్లిదండ్రులు... అనగా వియ్యంకుల వారితో కలిసి దిగిన ఫోటోను చిరంజీవి షేర్ చేశారు. సాధారణంగా చిన్నారి పుట్టిన 21వ రోజున బారసాల వేడుక చేస్తారు. ఆ రోజు బిడ్డను ఉయ్యాలలో వేయడం, పేరు పెట్టడం (నామకరణం) చేస్తారు. చిరు మనవరాలు జన్మించి పది రోజులు మాత్రమే అయ్యింది. ఈ రోజు అమ్మాయికి నామకరణం చేశారు. అపోలో ఆస్పత్రిలో ఉపాసన డెలివరీ జరిగింది. ఆస్పత్రి నుంచి ఇంటికి వెళ్ళే ముందు రామ్ చరణ్, ఉపాసన దంపతులు పాపతో సహా మీడియా ముందుకు వచ్చారు. పాప ముఖాన్ని కనపడకుండా జాగ్రత్త పడ్డారు. అప్పుడు పాపకు ఆల్రెడీ పేరు పెట్టినట్లు చెప్పుకొచ్చారు. నామకరణం రోజున పేరును చెబుతామని రామ్ చరణ్ తెలిపారు. ‘పాపది ఎవరి పోలిక?’ అని ప్రశ్నించగా... “నాన్నలా ఉంది” అని చెప్పారు. రామ్ చరణ్, ఉపాసన దంపతులకు బిడ్డ జన్మించిన రోజున మెగాస్టార్ చిరంజీవి మీడియా ముందుకు వచ్చారు. ఆయన ఆంజనేయ స్వామి భక్తుడు అనేది అందరికీ తెలిసిన విషయమే. హనుమంతునికి ప్రీతికరమైన రోజు మంగళవారం. ఆ రోజు అమ్మాయి పుట్టడంతో మెగాస్టార్ మరింత సంబరపడ్డారు. తన ఆనందం వ్యక్తం చేశారు. రామ్ చరణ్ విజయాలు, వరుణ్ తేజ్ నిశ్చితార్థం, మనవరాలు పుట్టడం... తమ ఇంట అన్నీ శుభకార్యాలు జరుగుతున్నాయని తెలిపారు. ‘ఆర్ఆర్ఆర్’తో గత ఏడాది భారీ విజయం అందుకోవడం మాత్రమే కాదు, గ్లోబల్ ఆడియన్స్ కాంప్లిమెంట్స్ అందుకున్న రామ్ చరణ్... సౌత్ ఇండియన్ స్టార్ దర్శకుడు శంకర్, అగ్ర నిర్మాత ‘దిల్’ రాజుతో ‘గేమ్ ఛేంజర్’ చేస్తున్నారు. ఇప్పుడీ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. ఇది పాన్ ఇండియా సినిమా. దీని తర్వాత ‘ఉప్పెన’ ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వంలో మరో పాన్ ఇండియా సినిమా చేయనున్నారు. కన్నడ దర్శకులు ప్రశాంత్ నీల్, నర్తన్ దర్శకత్వంలో కూడా ఆయన సినిమాలు చేసే అవకాశం ఉంది. చర్చలు జరుగుతున్నాయి

# 'సిద్ధార్థ్ రాయ్' టీమ్ ని అభినందించిన స్టార్ డైరెక్టర్ సుకుమార్



'సిద్ధార్థ్ రాయ్' చిత్రం టాక్ ఆఫ్ ది టౌన్ గా హెడ్ లైన్స్ లో నిలిచింది. పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్ దీపక్ సరోజ్ హీరోగా పరిచయమవుతున్న చిత్రమిది. వి యశస్వీ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇటీవలే విడుదలైన ఈ చిత్రం టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా స్టార్ డైరెక్టర్ సుకుమార్ ‘సిద్ధార్థ్ రాయ్’ టీమ్ ని అభినందించారు. దీపక్ సరోజ్, దర్శకుడు వి యశస్వీ ని పుష్ప2 సెట్స్ కి ఆహ్వానించిన సుకుమార్ తన బెస్ట్ విషెస్ అందించారు. టీజర్ తనకి చాలా నచ్చిందని, కంటెంట్ యూనిక్ గా వుందని ప్రశంసించారు సుకుమార్. టీజర్ తో అందరి దృష్టిని ఆకర్షించిన ‘సిద్ధార్థ్ రాయ్’ చిత్రానికి బిజినెస్ పరంగా బయ్యర్ల నుంచి మంచి ఫ్యాన్సీ ఆఫర్లు వస్తున్నాయి. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ ఉ విహాన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం 1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయినలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. రధన్ సంగీతం అందిస్తుండగా, సామ్ కె నాయుడు కెమెరా మెన్ గా, ప్రవీణ్ పూడి ఎడిటర్ గా పని చేస్తున్నారు.

# అల్లరి నరేష్ హాస్య మూవీస్ అనౌన్స్ మెంట్



హీరో అల్లరి నరేష్ వెరైటీ సబ్జెక్ట్ లను ఎంచుకుంటున్నారు. ఈరోజు ఆయన 62వ ప్రాజెక్ట్‌ను అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. చిత్రానికి సోలో బ్రతుకే సో బెటరు ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వం వహిస్తుండగా, తాజాగా సామజవరగమనతో బ్లాక్ బస్టర్ అందించిన హాస్య మూవీస్ బ్యానర్ పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించనున్నారు. నరేష్ పుట్టినరోజు సందర్భంగా యూనిక్ స్టైల్ కాన్సెప్ట్ వీడియో ద్వారా చేసిన అనౌన్స్ మెంట్ ఆసక్తికరంగా ఉంది. దర్శకుడు, అల్లరి నరేష్‌కి ఫోన్ చేసి కథ చెప్పడానికి మాస్ బార్ ను సెలెక్ట్ చేసుకుంటాడు. లవ్, ఎమోషన్, యాక్షన్, డ్రామా అంశాలతో కూడిన కథ నరేష్‌ని మెప్పించిన తర్వాత.. సినిమాకు పని చేసే సాంకేతిక నిపుణులను పరిచయం చేశారు. ఈ కథ చాలా యూనిక్ గా వుంటుంది. ఇందులో నరేష్ డిఫరెంట్ పాత్రలో కనిపిచనున్నారు. ఈ చిత్రానికి సీతారామం ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా, మానాడు, రంగం, మట్టి కుస్తి చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ కెమరామెన్ గా పని చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. దర్శకుడు సుబ్బు స్వయంగా కథ, స్క్రీన్ ప్లే అందిస్తుండగా, విప్పర్తి మధు స్క్రీన్ ప్లే రైటర్ గా పని చేస్తున్నారు. హీరో భావోద్వేగ ప్రయాణంలో సాగే కథ 1990 నేపథ్యంలో ఉంటుంది. సెప్టెంబర్ చివరి నుంచి షూట్ ను ప్రారంభిస్తారు.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi , e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950